# టైమ్స్ ఆఫ్ వార్త

ఎడిటర్ : గూడూరు జనార్థన్ రెడ్డి

తెలుగు దినపత్రిక

తెలంగాణ సోమవారం, 16 - డిసెంబర్ - 2024 సంపుటి : 16 సంచిక : 131 పేజీలు 08 వెల : 6/-




## ప్రజలను వదిలి..పైసల కోసం వెళ్లినోడు నాయకుడా?

### సంజయ్‌పై బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత ఫైర్

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

కేసీఆర్ బొమ్మతో గెలిచిన ఏ మొహంపెట్టుకుని కాంగ్రెస్ పార్టీలో వెళ్లావంటూ ఎంఎల్ఏ సంజయ్‌కుమార్‌ను బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత నిలదీశారు. నేడు జగిత్యాలలో బీఆర్ఎస్ కవిత పర్యటించారు. ఈ క్రమంలో ధరూర్ బైపాస్ వద్ద గజమాలతో పార్టీ నేతలు, కార్యకర్తలు స్వాగతం పలికారు. పెద్దసంఖ్యలో మహిళలు, కార్యకర్తలు తరలివచ్చారు. బైపాస్ వద్ద ఉన్న అంబేడ్కర్ విగ్రహానికి కవిత పూలమాల వేసి నివాళులర్పించారు. మహిళలతో కలిసి బతుకమ్మ ఆడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ కుమార్‌పై ఆమె సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆమె మాట్లాడుతూ.. నియోజకవర్గ అభివృద్ధికి ఏడాది నుంచి ఒక్క రూపాయి సైతం తేలేదని ఆరోపించారు. అయినా ఎందుకు పార్టీ వీడి వెళ్లావంటూ జగిత్యాల ఎమ్మెల్యేను ఆమె సూటిగా ప్రశ్నించారు. ప్రజలను వదిలి.. పైసల కోసం వెళ్లినోడు నాయకుడా? అంటూ సంజయ్ కుమార్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. తట్టెడు మట్టి తీయ్యలేదు.. అసెంబ్లీకి ఏ మొహం పెట్టుకుని పోతావంటూ సంజయ్‌పై నిప్పులు చెరిగారు. కాంగ్రెస్ పాలనలో తెలంగాణ తల్లిని, బతుకమ్మను దూరం చేస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ ఏర్పాటు చేసిన తెలంగాణ తల్లి విగ్రహంలో బతుకమ్మ లేకపోవడంపై మహిళలు మండిపడుతున్నారని తెలిపారు. ఆరు గ్యారంటీల్లో భాగంగా మహిళలకు 2500 ఇస్తామన్న హామీ ఏమైందని రేవంత్ సర్కార్‌ను నిలదీశారు. కాగా , ఈ కార్యక్రమానికి భారీగా హాజరైన బి ఆర్ ఎస్ నేతలు , కార్యకర్తలను చూసి జగు త్యాల అంటేనే బీఆర్ఎస్ అడ్డా అని మీ అందర్నీ చూస్తే తెలిసిపోతుందన్నారు కవిత.

## భూమిలేని పేదలకు రూ.12వేలు..

- ఏడాదికి రెండు విడతలుగా అమలు..
- డిసెంబర్ 28న రూ.6వేలు జమ
- కేసీఆర్ పదేండ్ల అప్పులపై చర్చకు సిద్ధమా..?
- జిల్లాలను అనుసంధానిస్తూ రీజినల్ రింగ్ రోడ్డు
- ఉపముఖ్యమంత్రి, మల్లు భట్టి విక్రమార్క



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

భూమిలేని వ్యవసాయ కూలీలకు ఇస్తామన్న రూ.12వేల హామీని ఈనెల 28వ తేదీ నుంచి అమలు చేస్తామని ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధనవనరుల శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రకటించారు. ఏడాదికి రెండు విడతలుగా ఈ నగదును జమ చేస్తామని తెలిపారు. సంక్రాంతి నుంచి రైతుభరోసా డబ్బులు కూడా ఇస్తామని పునరుద్ఘాటించారు. ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో భట్టి మాట్లాడారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటి వరకు వ్యవసాయానికి నేరుగా రూ.50,953 కోట్లు ఖర్చు చేసిందన్నారు. పదేండ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ఒరగబెట్టిందేమీ లేదని తెలిపారు. ఉన్నది లేనట్టు.. లేనిది ఉన్నట్టు భ్రమలు కల్పించి ప్రజలను మోసం చేసిందన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై బీఆర్ఎస్ తప్పుడు ప్రచారం చేస్తోందన్నారు. అప్పులపై ప్రజలను పక్కదోవ పట్టిస్తోందని, బీఆర్ఎస్ పదేండ్ల పాలనలో చేసిన అప్పులపై తమ దగ్గర పక్కా లెక్కలు ఉన్నాయని స్పష్టంచేశారు.

### కేసీఆర్ పదేండ్లలో చేసిన అప్పులపై చర్చకు సిద్ధమా..?

కేసీఆర్ బీఆర్ఎస్ పదేండ్ల పాలనలో చేసిన అప్పులపై చర్చకు సిద్ధమా.. అని భట్టి ప్రశ్నించారు. రాష్ట్రప్రభుత్వం బ్యాంకులకు 2014 నాటికి చెల్లించాల్సిన అప్పు రూ.6,400 కోట్లు ఉండగా, పదేండ్లలో ఆ అప్పుల వల్ల ఏడాదికి రూ.66,782 కోట్లు వడ్డీ చెల్లించాల్సిన దుస్థితికి కేసీఆర్ ప్రభుత్వం తీసుకెళ్లిందన్నారు. బీఆర్ఎస్ పాలనలో చేసిన అప్పులకు తాము వడ్డీలు కడుతున్నామని తెలిపారు.

మిగతా 7లో..



## జైలుకు పంపిస్తానని బెదిరిస్తున్నారు..

### సీఎం రేవంత్‌పై కేటీఆర్ ధ్వజం

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మానసికస్థితి దిగజారుతోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు ఆరోపించారు. సీఎం రేవంత్ రెడ్డిపై ట్విట్టర్ (ఎక్స్) వేదికగా కేటీఆర్ తీవ్ర విమర్శలు గుప్పించారు. "బ్యాగు నిండా నోట్ల కట్టలతో పట్టుబడి జైలు జీవితం అనుభవించిన తర్వాత, అందరూ అదే అనుభవించాలనే ఉద్దేశం రేవంత్ రెడ్డికి ఉందని అనిపిస్తోంది. తమ ప్రభుత్వం ప్రారంభించిన పథకం పైన, తమ కంపెనీ కార్యకలాపాలపైన ఆ పథకం ప్రభావాన్ని వ్యక్తపరిచినందుకు వంటి ప్రముఖ సంస్థ సీనియర్ ఎగ్జిక్యూటివ్‌ని జైలుకు పంపిస్తాను అంటూ ఏ ముఖ్యమంత్రి కూడా మాట్లాడరు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టిన సంస్థల అధిపతులను జైలుకు పంపిస్తానంటూ రేవంత్

మిగతా 7లో..

## గ్రూప్-2 పరీక్షలు ప్రశాంతం

### పేపర్-1లో 46.75, పేపర్-2లో 46.30 శాతం హాజరు

### వికారాబాద్ పరీక్షా కేంద్రంలో సెల్‌ఫోన్‌తో చిక్కిన అభ్యర్థి

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లాల్లో నిర్వహించిన గ్రూప్-2 పరీక్షలు ప్రశాంతగా ముగిశాయని టీజీపీఎస్సీ కార్యదర్శి నవీన్ నికోలస్ ఒక ప్రకటనలో తెలిపారు. పేపర్-1లో జనరల్ స్టడీస్, ఎబిలిటీస్, పేపర్-2లో చరిత్ర, రాజకీయాలు, సమాజం పాఠ్యాం శాలు ఉన్నాయని పేర్కొన్నారు. మొత్తం 5,51,855 మంది పరీక్షకు ధరఖాస్తు చేసుకోగా తొలి రోజు నిర్వహించిన పేపర్-1లో 2,57,981 మంది, పేపర్-2లో 2,55,490 అభ్యర్థులు పరీ క్షలకు హాజరయ్యారని తెలిపారు. కాగా పేపర్-1లో 46.75, పేపర్-2లో 46.30 శాతం హాజరు నమోదైందని పేర్కొన్నారు. వికారాబాద్ పరీక్షా కేంద్రంలో సెల్‌ఫోన్‌తో అభ్యర్థి చిక్కాడు.



## ఆధార్ ఉచిత అప్‌డేట్ గడువు పెంపు..




టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

దేశంలో ప్రభుత్వ, ప్రయివేటు పరంగా ఎలాంటి గుర్తింపుకైనా ఆధార్ కార్డు ప్రామాణికంగా ఉన్న సంగతి తెలిసిందే. కాగా, ఆధార్ కార్డుల్లో సవరణలు, అప్ డేట్ చేసుకోవడం కోసం కేంద్రం ఇప్పటికే పలుమార్లు గడువు పొడిగిస్తూ వచ్చింది. తాజాగా మరోసారి గడువు పెంచింది. వచ్చే ఏడాది జూన్ 25 వరకు ఎలాంటి రుసుం చెల్లించనవసరం లేకుండానే ఆధార్ అప్ డేట్ చేసుకోవచ్చని కేంద్రం తన ప్రకటనలో వెల్లడించింది. గతంలో పొడిగించిన గడువు నేటితో ముగియడంతో కేంద్రం ఈ నిర్ణయం తీసుకుంది.

## బీబీనగర్ ఎయిమ్స్ పాలక మండలి సభ్యులుగా భువనగిరి ఎంపీ చామల

### అంచలంచలుగా స్వశక్తితో కాంగ్రెస్‌లో ఎదిగిన చామల..

### భారీ మెజార్టీతో భువనగిరి పార్లమెంట్ స్థానాన్ని దక్కించుకున్న చామల



6లో..



## నేటి నుంచి మళ్లీ అసెంబ్లీ

### వారంరోజులు కొనసాగే అవకాశం.. నేడు బీఏసీలో నిర్ణయం

### మధ్యాహ్నం 2 గంటలకు క్యాబినెట్

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

అసెంబ్లీ సమావేశాలు మళ్లీ సోమవారం నుంచి ప్రారంభం కానున్నాయి. ఈనెల 9న అసెంబ్లీ సమావేశాల్ని ప్రభుత్వం లాంఛనంగా ప్రారంభించిన విషయం తెలిసిందే. ఆరోజు కొన్ని బిల్లుల్ని శాసనసభలో ప్రవేశపెట్టి, సోనియాగాంధీ జన్మదినం సందర్భంగా ఆమెకు ధన్యవాదాలు తెలిపి, సభను ఈనెల 16వ తేదీకి వాయిదా వేసిన విషయం తెలిసిందే. 9వ తేదీనే తెలంగాణ తల్లి విగ్రహాన్ని ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి సచివాలయ ప్రాంగణంలో ప్రారంభించారు. ఈ నేపథ్యంలో మళ్లీ వారం తర్వాత శాసనసభ, శాసనమండలి సమావేశాలు ప్రారంభం కానున్నాయి. ఉదయం పది గంటలకు ప్రశ్నోత్తరాలతో సమావేశాలు ప్రారంభమవుతాయని శాసనసభ కార్యదర్శి డాక్టర్ వీ నర్సింహాచార్యులు తెలిపారు. ప్రభుత్వం ఈనెల 9న ఐదు ఆర్డినెన్సుల్ని సభలో ప్రవేశపెట్టింది.

మిగతా 7లో..

TIMES OF VARTHA (16-12-2024)MADK_times of varha main (13-2).qxd 12/16/2024 6:03 AM Page 2



## తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమం



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం సభ్యత్వం నమోదుకార్యక్రమంలో భాగంగా కొదమూరు గ్రామంలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండపర్తి గోవిందరావు ,రాష్ట్ర రైతు సంఘం జిల్లా కోశాధికారి కూచిపూడి రవి రైతులందరికీ సభ్యత్వం ఇవ్వడం జరిగినది.రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ రెండు లక్షల రుణమాఎని రైతులందరికీ తక్షణమే చేయాలని వడ్లకు బోనస్ డబ్బులు ఇవ్వాలని రైతు భరోసా 15 వేల రూపాయలు ఖరీఫ్ రెండు పంటలకి ఇవ్వాలని 16 వా తారీకు ఎమ్మార్వో ఆఫీస్ ముందు జరగబోయే ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొదమూరు మాజీ సర్పంచ నక్కన బోయిన సుజాత కృష్ణ,భారతకమ్యూనిస్టు పార్టీ మండల నాయకులు చల్ల గుండ్ల వెంకటేశ్వర్లు,వేముల సతీష,జనగాం వెంకటేశ్వర్లు ,ఎల్నాటి లక్ష్మయ్య,బోళ్ల భాను, చలగొండ్ల సాయి,చంద్రకాం నీసాయి,చంద్రకాం నీవెంకన్న,నారపోగు శీను,చిట్టి మోదు నవీను,గుజ్జు కృష్ణ,మాదీన్ని సైదుల,నిమ్మకంటి నాగేశ్వరరావు, మంచి కంటి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## రోటరీ క్లబ్ జెమ్స్ ఆధ్వర్యంలో సైకిళ్ల పంపిణీ



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

రోటరీ క్లబ్ ఆఫ్ జెమ్స్ ఆద్వర్యంలో నిజామాబాదు నగరంలోని మాణిక్ భవన్ పాఠశాలలో విద్యార్థినిలకు సైకిళ్ళు పంపిణీ చేశారు. ఇందులో భాగంగా మాణిక్ భవన్, గుండారం, శంకర్ భవన్ ప్రభుత్వ పాఠశాలలతో పాటు ఆర్చిడ్, సెయిట్ జేవియర్ పాఠశాలలవిద్యార్థులకు సైకిళు ్ళ అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రముఖ వైద్యులు ఎం. భూంరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణ అలవర్చుకోవాలన్నారు. ప్రస్తుత పోటీ యుగంలో పోటీతత్వంతో ముందుకు సాగాలన్నారు. కష్ట పడి పట్టుదలతో చదివితే ఉత్తమ ఫలితాలు సాదిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ అద్యక్ష కార్యదర్శులు పద్మ శ్రీనివాస్, గౌరీ శంకర్, ఉపాధ్యక్షులు బి. వీరబ్రహ్మం, సభ్యులు గిరీష్ కుమార్, కోటగిరి చంద్రశేఖర్, గంజి రమేష్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు,

## ఘనంగా శ్రీ దత్తాత్రేయ జన్మదిన వేడుకలు...



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ పట్టణంలోని ద్వారకా నగర్ సాయిబాబా ఆలయంలో గల దత్తాత్రేయ మందిరంలో ఆదివారం దత్తాత్రేయ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.తెల్లవారు జామునుండి భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి తరలివచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు.భక్తులు దత్త చరిత్ర సామూహిక పారాయణము పాటించారు.సాయంత్రం పల్లకి సేవ నిర్వహించబడుతుందని భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీ దత్తాత్రేయుని కృపకు పాత్రులు కావాలని కమిటీ సభ్యులు కోరారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు కులకర్ణి అశోక్ రావు , కోశాధికారి పబ్బమురళి,భక్తులు శేఖర్, వేంకటరమణారావు,తదితరులు పాల్గొన్నారు.

# బాపూజీ వచనాలయాన్ని కాపాడుకోవడం మన అందరి బాధ్యత

**అసెంబ్లీ ఎన్నికలు తలపించే విధంగా బాపూజీ వచనాలయ ఎన్నికలు...!**

**కల్లు, సారా, లిక్కర్ కాంట్రాక్టర్లు ఉచ్చలవిడిగా అక్రమాలకు పాల్పడ్డారు**

**గత, ప్రస్తుత అధ్యక్షుడు దొంగ ఓట్లకు పాల్పడ్డారని ఆరోపణలు**

**ఈ ఎన్నికల్లో ఇతరులను పోటీ చేయనివ్వకపోవడంలో ఆంతర్యమేంటో...**

**దీంతో బాపూజీ వచనాలయ వాస్తవాలు వెలుగులోకి వస్తున్నాయి**

**సాయి కుమార్ నామినేషన్ను ఉద్దేశపూర్వకంగానే తీరస్కరించ్చారు**

**ఈ విచారణ పై త్వరలో కోర్టు తీర్పు రాబోతోంది**

**నిజామాబాద్ ప్రెస్ క్లబ్ లో పరిరక్షణ కమిటీ ఘాటుగా విమర్శలు**

టైమ్స్ అఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని బాపూజీ వచనాలయాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని బాపూజీ వచనాలయ పరిరక్షణ కమిటీ ముక్తకంఠంతో నినాదించింది. ఆదివారం స్థానిక నిజామాబాద్ ప్రెస్ క్లబ్ లో బాపూజీ వచనాలయ పరిరక్షణ సమితి కమిటీ తొలి సమావేశం జరిగింది. ఈ సమావేశానికి బాపూజీ వచనాలయ పరిరక్షణ సమితి కన్వీనర్ కోనేరు సాయి కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సిపిఎం పార్టీ కార్యదర్శి రమేష్ బాబు మాట్లాడుతూ బాపూజీ వచనాలయంలో ప్రజలకు అందు బాటులో జిల్లా కేంద్రం నడిబొడ్డులో ఉన్న వచనాలయాన్నీ కాపాడుకోవడం మనందరి బాధ్యత అని, తమ పార్టీ తరఫున వచనాలయ పరిరక్షణ సమితికి పూర్తిగా సహకరిస్తామని తెలిపారు.అదేవిధంగా ఏఐటీయూసీ నాయకుడు వై. ఓమయ్య మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికలను తలపించే విధంగా బాపూజీ వచనాలయ ఎన్నికలు జరిగాయని, కల్లు, సారా లిక్కర్ కాంట్రాక్టర్లు విచ్చలవిడిగా అనేక అక్రమాలకు పాల్పడ్డారని, ఒకే ఇంట్లో 20 ఓట్లు, ఇంకో ఇంట్లో 10 ఓట్ల లెక్కన గతంలో పనిచేసిన అధ్యక్షుడు ప్రస్తుత అధ్యక్షుడు అని చెప్పుకుంటున్న వ్యక్తి దొంగ ఓట్లు నమోదు చేశారని తెలిపారు. కాబట్టి ఈ అక్ర మార్కుల గుట్టెంటో ఈ వచనాలయంలో వీరు అక్రమాలకు పాల్పడు తున్నారని,వీరికి వ్యతిరేకంగా పోరాటంలో మా సిపిఐ పార్టీ ప్రతి కార్యక్రమంలో కలిసి ఉంటుందని తెలిపారు. సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ తరఫున శివ మాట్లాడుతూ గతంలో దోమకొండ సంస్థానం నుంచి విలువైన పుస్తకాలను ఈ బాపూజీ వచనాలయానికి దానంగా ఇవ్వడం జరిగిందని, అవి దాదాపు 30 వేల పుస్తకాలుగా ఉంటాయని తెలిసిందని ఆయన గుర్తు చేశారు. ఇంత విలువైన ఈ బాపూజీ వచనాలయం కొంతమంది తమ గుప్పెట్లో పెట్టుకోవడానికి ఎందుకు ఇంత అష్ట కష్టాలు పడుతూ ఎన్నికల్లో ఇతరులు పోటీ చేయించనీయకుండా ఐదు సంవత్సరాలు, మూడు సంవత్సరాలు అంటూ నిబంధనలు ఎందుకు పెడుతున్నారని సందేహం వ్యక్తం చేశారు. దీని వెనుక మతలవేందో ప్రజలకు తెలియజేయడంలో పరిరక్షణ సమితి చేసే పోరాటంలో మేం కూడా భాగం పంచుకుంటామని తెలిపారు. పౌర హక్కుల సంఘం నాయకుడు, ప్రముఖ న్యాయవాది ఆల్గోట్ రవీందర్ మాట్లాడుతూ ప్రజలు ఇంతవరకు ఈ బాపూజీ వచనాలయంలో ఏం జరుగుతుందో తెలియదని, కానీ ఎన్నిక ద్వారా ప్రజలకు, పట్టణ ప్రజలకు వాస్తవాలు కొన్ని బయటకు వస్తున్నాయని, పూర్తి వాస్తవాలు బయటకు రప్పించి ఈ వచనాలయాన్ని పేద ప్రజలకు, పేద విద్యార్థులకు ఉన్నత చదువుల కోసం వెళ్లే వారికి ఉపయోగ పడేటట్లు చేయాలని అన్నారు.అందుకోసం న్యాయవాదిగా పవర్ అప్పుడు నేతగా నా ధర్మాన్ని నేను నా అండను బాపూజీ పరిరక్షణ సమితికి అందిస్తానని తెలిపారు. పిడిఎస్యు విద్యార్థి నాయకుడు గణేష్ మాట్లాడుతూ గతంలో ఖలీల్ వాడి గ్రౌండ్ కోసం విద్యార్థులు, సిటిజన్స్ కమిటీ కోనేరు సాయి కుమార్ నాయకత్వంలో పోరాడిందని, ఇప్పుడు కూడా ఈ బాపూజీ వచనాలయం కోసం, స్థలం కోసం అవినీతిపరులకు వ్యతిరేకంగా కబ్జాదారులకు వ్యతిరేకంగా విద్యార్థులకు అండగా ఉంటామని తెలిపారు. అనంతరం బాపూజీ వచనాలయ మొన్నటి ఎన్నికల్లో అధ్యక్ష పదవికి పోటీ చేసిన కోనేరు సాయి కుమార్ నామినేషన్ ను ఉద్దేశపూర్వకంగా తిరస్కరించడం జరిగిందని, ఆ విచారణ హైకోర్టులో నాలుగు వారాల్లో రాబోతుందని, ప్రజలందరూ ఈ అవినీతిపరులు కల్లు, సారా, లిక్కర్ కాంట్రాక్టర్ల ఈ కుంభకోణాన్ని చేదిస్తామని విద్యార్థి లోకాన్ని బాపూజీ వచనాలయ పరిరక్షణ సమితికి అండ దండలు అందిస్తామని తెలిపారు.

## సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

**టీఎస్ యుటిఎఫ్ అధ్యక్ష కార్యదర్శులు సత్యానంద్, రమేష్**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ





సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని టిఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్య దర్శులు డి.సత్యా నంద్, ఓ.రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఆదివారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ధర్నా చౌక్‌లో ఎస్ఎస్ఏ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన సమ్మె కార్యక్రమానికి టీఎస్ యుటిఎఫ్ సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమగ్ర శిక్ష అభియాన్ లో పనిచేస్తున్న ఉద్యోగులు అదేవిధంగా కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో,అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్స్ లో పనిచేస్తున్న ఉద్యోగులందరిని రెగ్యులర్ చేయాలని ప్రతి ఉద్యోగికి జీవిత బీమా,ఆరోగ్య బీమా సౌకర్యం కల్పించాలని,మహిళా ఉద్యోగులకు వేతనంతో కూడిన 180 రోజుల ప్రసూతి సెలవులు ఇవ్వాలని,మరణించిన ఉద్యోగుల కుటుంబాలకు 15 లక్షల ఎక్స్గ్రేషియా చెల్లించాలని, పదవి విరమణ బెనిఫిట్స్ 20 లక్షలు ఇవ్వలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి వి.సాయన్న, డిచ్ పల్లి మండల బాధ్యులు రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమ తెలంగాణ తల్లి విగ్రహ ప్రతిష్టాపనకు ఎమ్మెల్సీ కవిత భూమిపూజ

**ప్రభుత్వ ఆదేశాలను ధిక్కరించి ఉద్యమ తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు**

**గ్రామ గ్రామాన ఉద్యమ తెలంగాణ తల్లి విగ్రహాన్ని ప్రతిష్టిస్తాం**

**బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి





ప్రభుత్వం జారీ చేసిన గెజిట్ ను, ఆదేశాలను ధిక్కరించి జగిత్యాల పట్టణంలో ఉద్యమ తెలంగాణ తల్లి ఏర్పాటుకు బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పూనుకున్నారు. భారీ ఉద్యమ తెలంగాణ తల్లి విగ్రహాన్ని ప్రతిష్టించడానికి భూమి పూజ నిర్వహించారు. ఆదివారం ఎమ్మెల్సీ కవిత జిల్లాలో పర్య టించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవితకు బీఆర్ఎస్ కార్యకర్తలు గజమాలతో ఘనస్వాగతం పలికారు. అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్సీ కవిత పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం తెలంగాణ తల్లి విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ... ప్రభుత్వం ఎన్ని జీవోలు, గెజిట్ లు జారీ చేసినా ఉద్యమ తెలంగాణ తల్లినే తాము ప్రతిష్టించుకుంటామని తేల్చిచెప్పారు. కేసులకు భయపడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. ఉద్యమకాలంలో తెలంగాణ తల్లి తమకు స్ఫూర్తిని ఇచ్చిందని, ధైర్యాన్ని నింపిందని తెలియజేశారు. ఉద్యమ తెలంగాణ తల్లి చేతిలోని బతుకమ్మను కాపాడుకొని విశ్వమంతా వ్యాపింపజేస్తామని తెలిపారు. తెలంగాణ అస్తిత్వంపై కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్నదాడిని గ్రామ గ్రామాన ఎండగడుతామని అన్నారు. గ్రామ గ్రామాన ఉద్యమ తెలంగాణ తల్లి విగ్రహాలను ప్రతిష్టిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, జగిత్యాల జిల్లా పార్టీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, జగిత్యాల జిల్లా పరిషత్ మాజీ చైర్ పర్సన్ దావ వసంత, మాజీ మార్కెట్ చైర్మన్ లోక బాపి రెడ్డి, దావా సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి అనుసరిస్తున్న రాజకీయ విధానం




**రాజ్యాంగ మూల సూత్రాలకే ప్రమాదం**

**మార్క్సిస్టు - అంబేడ్కరిస్టు సైద్ధాంతిక రచయిత సాదు మాల్యాద్రి**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

బిజెపి కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రాజకీయ ఆర్థిక సామాజిక సాంస్కృతిక విధానాల వల్ల రాజ్యాంగ మౌలిక సూత్రాలకే పెను ప్రమాదమని మార్క్సిస్టు - అంబేడ్కరిస్టు సైద్ధాంతిక విశ్లేషకులు రచయిత సాదు మాల్యాద్రి ఆందోళన వ్యక్తం చేశారు.బహుజన లెఫ్ట్ పార్టీ బహుజన కమ్యూనిస్టు తెలంగాణ రాష్ట్ర ప్రథమ మహాసభలు నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని న్యూ అంబేడ్కర్ భవన్ లో రెండవ రోజు జరిగిన ప్రతినిధుల సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మార్క్సిజం- అంబేద్కరిజం శ్రామిక వర్గ ప్రజాస్వామ్య ప్రత్యామ్నాయం అంశంపై మాట్లాడుతూ 75 సంవత్సరాల స్వాతంత్ర్యం అనంతరం ఇంకా దేశంలో కుల వివక్షతతో కూడిన అసమానతలు పెరిగాయని తెలిపారు. భారత బహుజన శ్రామిక ప్రజలు గౌతమ బుద్ధుడు, మహాత్మా జోతిబా పూలే, సావిత్రమ్మ పూలే, అంబేద్కర్ అంబేద్కర్, సాహు మహారాజ్, పెరియార్ లాంటి మహానీయుల ఆలోచన విధానంతో ఉద్యమించడం ద్వారా బిజెపి మతోన్మాద రాజకీయాలను ఓడించడం సాధ్యమవుతుందని సాదు మాల్యాద్రి చెప్పారు. ప్రపంచ వ్యాప్తంగా సోషలిస్టు విప్లవ శక్తులు పార్లమెంటరీ ప్రజాస్వామ్య ద్వారా అధికారంలోకి వస్తున్నారని తెలిపారు. ఇటీవల కాలంలో శ్రీలంకలో మార్క్సిస్టు పార్టీ నేత ఆ దేశ అధ్యక్షుడిగా ఎన్నికైన విషయాన్ని గుర్తు చేశారు.50 సంవత్సరాల కాంగ్రెస్ పార్టీ పాలనను వ్యతిరేకించే బిజెపి నాయకులు వాజపేయ్ ఐదు సంవత్సరాలు, ప్రస్తుత మోదీ నాయకత్వంలో 11 సంవత్సరాలు మొత్తం 16 సంవత్సరాల పాటు దేశాన్ని పాలించిన బిజెపి, కాంగ్రెస్ పార్టీ పాలన కంటే ఏ విషయంలో భిన్నంగా ఉందని సాదు మాల్యాద్రి ప్రశ్నించారు. దేశవ్యాప్తంగా మద్దతు ధర కోసం ఉద్యమించిన రైతులపై కనీస వేతనాల చట్ట కోసం ఉద్యమించిన కార్మిక వర్గంపై మోదీ ప్రభుత్వం నిర్దాక్షిణ్యంగా అణిచివేత చర్యలకు పాల్పడుతుందన్నారు. రెండవ రోజు ప్రతినిధుల సభకు ఆ పార్టీ రాష్ట్ర కమిటి సభ్యులు వడ్ల సాయి కృష్ణ, ముద్రకోల ఆంజనేయులు, పోషవ్వ, సి.హెచ్, కళా, అరుణలు అధ్యక్షత వహించారు.ఈ కార్యక్రమంలో బహుజన లెఫ్ట్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దండి వెంకట్, ప్రధాన కార్యదర్శి ఎస్. సిద్ది రాములు, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సబ్బని లత, బ్రాహ్మణపల్లి జగదీష్, మహిముద్, నాగారపు ఎల్లయ్య, ఎం. అజయ్, మనున్ జీజా బాయి, పద్మిని వాగ్మారే, ఎస్. డి. సయ్యద్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రూప్-2 పరీక్షా కేంద్రాలను పరిశీలించిన ఇంచార్జ్ పోలీస్ కమీషనర్ సింధు శర్మ



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ క్రైమ్

నిజామాబాద్ జిల్లా కేంద్రంలో ప్రారంభమైన గ్రూప్ 2 మొదటి సేషన్స్ పరీక్ష నేపద్యంలో నిజామాబాద్ ఇంచార్జ్ పోలీస్ కమీషనర్ సి. హెచ్. సింధూ శర్మ ఆద్వర్యంలో వివిధ కళాశాలలలో ఏర్పాటు చేయబడిన పరీక్షా కేంద్రాలను పరిశీలించారు. అక్కడ విధులలో ఉన్న సిబ్బందికి పలుసూచనలు చేశారు. ఇందులో భాగంగా జిల్లా వ్యాప్తంగా 63 పరీక్షా కేంద్రాలలో ప్రశాంతంగా ఈ పరీక్ష కొనసాగుతుందని తెలిపారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లో 144 సెక్షన్ ను అమలు చేస్తూ పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో అదనపు పోలీస్ కమీషనర్ (అడ్మిన్) బస్వారెడ్డి, అదనపు పోలీస్ కమీషనర్ ( ఎ.ఆర్ ) శంకర్ నాయక్, ఎ.సి.పిలు, సి.ఐలు, ఎస్.ఐలు, సిబ్బంది విధి నిర్వహణలో ఉన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
సోమవారం,
16-12-2024


# కెరియర్ ఫెయిర్ తో ఉజ్వల భవిష్యత్తుకు దోహదం

### జిల్లా విద్యాశాఖ అధికారి పార్శి అశోక్

### ప్రెసిడెన్సి స్కూల్లో ఘనంగా

### "స్ప్రౌట్ ది కెరియర్ ఫెయిర్"

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ విద్యావిభాగం





విద్యాభ్యాసం అనంతరం భవిష్యత్తులో ఉన్నత స్థాయిలో స్థిరపడేందుకు ఇలాంటి కెరియర్ ఫెయిర్ లు ఎంతో దోహదం చేస్తాయని జిల్లా విద్యాశాఖ అధికారి పార్శి అశోక్ అన్నారు. మోపాల్ గ్రామ శివారులో గల ప్రెసిడెన్సి ఉన్నత పాఠశాలలో "స్ప్రౌట్స్" ది కెరీర్ ఫెయిర్ అనే శీర్షికతో వైభవంగా కెరీర్ స్టాల్స్, ఎక్స్పర్ట్ సెషన్స్, సైకాయోమెట్రిక్ టెస్ట్ వంటి అద్భుతమైన అంశాలతో ఆదివారం ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడంతో భవిష్యత్తులో విద్యార్థులకు, తల్లిదండ్రులకు చక్కని ప్రణాళికతో ముందుకు వెళ్లడానికి ఎంతగానో తోడ్పడుతుందని అన్నారు. ముందు ముందు ఇలాంటి కార్యక్రమాలు ఇంకా ఎన్నో చేపట్టాలని కోరారు. మనిషి జీవితంలో ఎన్నో సాధించాలని అనుకుంటారు కానీ తీరా వయసు అయిపోయాక ఏదీ సాధించలేదని మదన పడుతుంటారన్నారు. అలా అనుకున్న లక్ష్యాన్ని సాధించిన వారు కొందరు మాత్రమే ఉంటారన్నారు. మరికొందరు జీవితంలో వచ్చే సమస్యలతో సతమతమవుతూ జీవితంతో రాజీ పడి జీవిస్తుంటారన్నారు. అలా కాకుండా భవిష్యత్తులో అనుకున్న గమ్యాన్ని చేరుకోవడానికి, అనుకున్న ఉద్యోగాన్ని పొందడానికి ఈ కార్యక్రమం ఎంతగానో దోహదపడుతుందని తెలిపారు. స్ప్రౌట్స్ ది కెరీర్ ఫెయిర్ ఆఫ్టర్ 5 ఇయర్స్ లో భాగంగా 15 స్టాల్స్, సైకాయోమెట్రిక్ టెస్ట్ నిర్వహించినట్లు తెలిపారు. విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. స్టడీ అబ్రాడ్, డిప్లమో కోర్సెస్ ఎన్డీఏ అండ్ స్పోర్ట్స్, మెడిసిన్, హొటల్ మేనేజ్మెంట్ ఆర్ట్స్, హ్యూమానిటీస్, సోషల్, సైన్స్ అండ్ లా మొదలగునవి వివిధ రంగాలలో నిష్ణాతులైన విద్యారంగా నిపుణులను ఆహ్వానించారు. వారు భవిష్యత్తులో విద్యార్థులు ఎంచుకునే రంగం పట్ల వారికున్న శ్రద్ధాసక్తులను ప్రోత్సహించి, వారికి చక్కగా విశ్లేషించి సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ శమంతా, పాఠశాల డైరెక్టర్ నల్ల శ్రావ్య, పాఠశాల ప్రిన్సిపల్ పవన కుమార్, డీన్ మహేష్, వైస్ ప్రిన్సిపల్ సురేష్, ఇన్నోవేటివ్ హెడ్ చరణ్, హెచ్.ఆర్.ఎం. కృపానిధి,ఈవెంట్ ఇంచార్జ్ రవి కిరణ్, శశాంక్, వ్యాయామ ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## జాతీయస్థాయి యోగా సాధకుల బృందానికి అభినందనలు



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

జాతీయస్థాయి యోగ పోటీల్లో ప్రాతినిధ్యం వహించిన జిల్లా సాధకులను జిల్లా యోగా అసోసియేషన్ ఆధ్వర్యంలో అభినందించారు. 5వ జాతీయస్థాయి యోగాసన పోటీలు కర్ణాటక రాష్ట్రం లోని తుమకూరులో ఈనెల 15 వరకు జరిగాయి. ఇందులో భాగంగా జాతీయస్థాయి సీనియర్, సీనియర్ ఏ, బి, సి, విభాగాలలో పోటీలు నిర్వహించారు. యోగాసన పోటీలకు వెళ్తున్న నిజామాబాద్ జిల్లా యోగాసన క్రీడాకారులతో రాష్ట్ర కార్యదర్శి నందనం కృపాకర్, సంయుక్త కార్యదర్శి రామ్ రెడ్డి, నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు యోగా రామచందర్, కార్యదర్శి బాల శేఖర్, నిజాంబాద్ జిల్లా సంయుక్త కార్యదర్శి సంగీత, యోగా సాధకులు డి. పద్మ, ఎం. సుజాత, కే. ప్రియాంక, జీ. రసజ్ఞ, డి. ప్రియాంక, ఎం. మంజుల, బి. రవళి, ఎం. రిత్విక ఉన్నారు. ఈ సందర్భంగా జిల్లా సాధకులను జిల్లా యోగా అసోసియేషన్ ఆధ్వర్యంలో అభినందించారు.

## విశ్రాంత ఉద్యోగుల క్రీడా పోటీలను ప్రారంభించిన అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ఖలీల్ వాడిలో గల విశ్రాంతి ఉద్యోగుల భవనంలో జరిగిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన నిజామాబాద్ జిల్లా స్థాయి ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల క్రీడా పోటీలను నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ అభివృద్ధిలో విశ్రాంత ఉద్యోగుల పాత్ర కీలకమైందన్నారు. వారు అందించిన సేవలను కొనియాడారు. విశ్రాంతి ఉద్యోగుల క్రీడా పోటీల ద్వారా మానసిక ప్రశాంతత కలుగు తుందన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉర్దూ అకాడమీ చైర్మన్ తహర్ బిన్, జిల్లా అధ్యక్షుడు మామిడ్యాల రవీందర్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి భోజ గౌడ్, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పోతన్ కార్ లక్ష్మి నారాయణ, రిటైర్డ్ ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆల్ పెన్షనర్స్ ఆధ్వర్యంలో ఆటల పోటీలు

### ఉత్సాహంగా పాల్గొన్న సీనియర్ సిటిజన్ లు





టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

వయవృద్ధుల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన వీర క్రీడ పోటీలలో సీనియర్ సిటిజన్ లు ఉల్లాసంగా ఉత్సాహంగా పాల్గొన్నారు. ఆనందోత్సవాల నడుమ ఆల్ పెన్షనర్స్ ఆధ్వర్యంలో ఆదివారం పెద్ద ఎత్తున పోటీలను నిర్వహించారు. పురుషులకు మల్లు స్వరాజ్యం ట్రస్ట్ భవన్ లో, మహిళలకు సి ఎస్ ఐ చర్చి ప్రాంగణంలో నిర్వహించారు. డిసెంబర్ 17 పెన్షనర్స్ దినోత్సవం సందర్భంగా ఆటల పోటీలను నిర్వహించడం జరిగింది. ఆదివారం జరిగిన ఆటల పోటీలను జిల్లా గౌరవాధ్యక్షులు శాస్త్రుల దత్తాత్రేయ రావు ప్రారంభించారు. చర్చి కాంపౌండ్ లోమహిళల కోసం జరిగిన ఆటల పోటీలను ఉపాధి శిక్షణ శాఖ మాజీ జిల్లా అధికారి డి. లక్ష్మీనారాయణ ప్రారంభించారు. స్కిల్ గేమ్స్ అయిన ఇండియన్ టాగ్, బకెట్ అండ్ బాల్, వాటర్ కాయన్, పాసింగ్ బాల్, లూడో, ఫాస్ట్ వాకింగ్, చెస్, తదితర పోటీలను దిగ్విజంగా నిర్వహించి విజేతలను ప్రకటించారు. మహిళలలో క్రీస్తు కుమారి, స్వర్ణలత, పద్మలత, పద్మ కుమారి వివిధ క్రీడాంశాలలో గెలుపొందారు. రిటైర్డ్ ఉద్యోగులు హమీరుద్దీన్, లక్ష్మీనారాయణ, సాయి రెడ్డి, అంసోజీ రావు, మేఘారాం, మధుసూదన్, కాలింగ్ బాస్కెట్లో రాధాకృష్ణ తదితరులు గెలుపు పొందారు.

## ఎడపల్లి శివారులో బైక్ చోరీ...

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

వరుస దొంగతనాలకు పాల్పడుతూ ఉండడంతో ఎడపల్లి మండల వాసులు భయబ్రాంతులకు గురవుతున్నారు.తాజాగా ఆదివారం మధ్యాహ్నం ఎడపల్లి మండల కేంద్రం శివారులో గుర్తు తెలియని వ్యక్తులు ఓ బైక్ ను ఎత్తుకెళ్లారు.వివరాలిలా ఉన్నాయి.. బోధన్ మండలం బర్దిపూర్ గ్రామానికి చెందిన సిద్దోళ్ల హన్మాండ్లు అనే వ్యక్తికి చెందిన టిఎస్16 ఎఫ్సి 7378 నెంబరు గల టీవీఎస్ ర్యాడాన్ బైక్ ను ఆదివారం ఎడపల్లి మండల కేంద్రం శివారులోని పెద్ద వాగు వద్ద పార్క్ చేసి పొలంపనుల నిమిత్తం పంట పొలాల్లోకి వెళ్ళాడు.ఈక్రమంలో ఆదివారం మధ్యాహ్నం గుర్తు తెలియని వ్యక్తులు ఆ బైక్ ను దొంగిలించుకొని వెళ్ళారు.పనులు ముగించుకొని బైక్ వద్దకువచ్చి చూడగా బైక్ లేకపోవడంతో ఆందోళన చెందిన హన్మాండ్లు స్థానికులకు సమాచారం అందించారు.అలాగే బాధితుడు ఎడపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

# కట్టుదిట్టమైన ఏర్పాట్ల నడుమ గ్రూప్-2 పరీక్షలు ప్రారంభం





### పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్

రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా నిర్వహిస్తున్న గ్రూప్ - 2 పరీక్షలు కట్టుదిట్టమైన ఏర్పాట్ల నడుమ ఆదివారం ప్రారంభం అయ్యాయి. జిల్లా కేంద్రంలోని గిరిరాజ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాన్ని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు ఆదివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్షలు నిర్వహిస్తున్న తీరును నిశితంగా పరిశీలించారు. నిబంధనలు పక్కాగా పాటిస్తున్నారా లేదా అన్నది గమనించి పలు సూచనలు చేశారు. కమిషన్ మార్గదర్శకాలను పాటిస్తూ సాఫీగా పరీక్షలు నిర్వహించాలని అన్నారు. ఆదివారం ఉదయం సెషన్ లో జరిగిన పరీక్షకు జిల్లాలో మొత్తం 19,855 మంది అభ్యర్థులకు గాను, 9070 మంది హాజరు కాగా, 10,785 మంది గైర్హాజరు అయ్యారని వివరించారు. ఆది, సోమవారాలలో ఉదయం, మధ్యాహ్నం చొప్పున మొత్తం నాలుగు సెషన్లలో జరిగే గ్రూప్-2 పరీక్షలు ప్రశాంత వాతావరణంలో, పకడ్బందీగా జరిగేలా అన్ని చర్యలు తీసుకున్నామని కలెక్టర్ వెల్లడించారు.

# సారంగాపూర్ కస్తూర్బా పాఠశాలను సందర్శించిన ఎమ్మెల్సీ కవిత

### పెంచిన డైట్ చార్జీలను కస్తూర్బా పాఠశాలలకూ

### అమలు చేయాలని డిమాండ్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి



జగిత్యాల జిల్లా సారంగాపూర్ లోని కస్తూర్బా పాఠశాలను ఎమ్మెల్సీ కవిత సందర్శించారు. అక్కడ విద్యార్థినులు, ఉపాధ్యాయులు, ఇతర సిబ్బందితో ముచ్చటించారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం విలేకరులతో మాట్లాడతూ... కస్తూర్బా పాఠశాలలకు కూడా పెంచిన డైట్ చార్జీలను ప్రభుత్వం వర్తింపజేయకపోవడం బాధాకరమన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 472 కస్తూర్బా పాఠశాలలు ఉన్నాయని, పెద్ద సంఖ్యలో విద్యార్థులున్నారని, కాబట్టి ఈ పాఠశాలలకు కూడా పెంచిన డైట్ చార్జీలను వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. కస్తూర్బా విద్యార్థినులకు మంచి పౌష్టికాహారాన్ని అందించాలని, ఈ విషయంపై రాజీ పడవద్దని ప్రభుత్వానికి సూచించారు. సర్వ శిక్ష అభియాన్ పథకం కింద పనిచేస్తున్న వారితో పాటు కస్తూర్బా పాఠశాలల్లో పనిచేస్తున్న టీచర్లను రెగ్యులరైజ్ చేస్తానని గతంలో సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారని, వెంటనే ఆ హామీని అమలు చేసి టీచర్లను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. గతంలో తాను ఎంపీగా ఉన్న సమయంలో జూనియర్ కాలేజీని మంజూరు చేయాలని స్థానికులు కోరారని, దాంతో అప్పటి సీఎం కేసీఆర్ జూనియర్ కాలేజీని మంజూరు చేశారని, త్వరలో అది ప్రారంభమవుతుందని చెప్పారు. కేసీఆర్ ఏ లక్ష్యంతో అయితే గురుకుల పాఠశాలల పెట్టారో ఆ లక్ష్యాన్ని దెబ్బతీసే విధంగా ఈ ప్రభుత్వం వ్యవరించిందని, దానికి ప్రతిచర్యగా బీఆర్ఎస్ ఉద్యమిస్తోందని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ చేసిన ఉద్యమాల వల్ల ప్రభుత్వం గురుకుల పాఠశాల విద్యార్థులకు డైట్ చార్జీలు పెంచడం, నూతన డైట్ మెనూను విడుదల చేయడాన్ని స్వాగతిస్తున్నామని అన్నారు. మరోవైపు, జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కాంగ్రెస్ పార్టీలో చేరడంపై విలేకరులు అడిగిన ప్రశ్నకు స్పందిస్తూ.సంజయ్ పార్టీ మారినా కూడా ప్రజలు కేసీఆర్ తో, బీఆర్ఎస్ పార్టీతో ఉన్నారని స్పష్టం చేశారు. రాహుల్ గాంధీ వచ్చి జగిత్యాలలో ప్రచారం చేసినా కూడా బీఆర్ఎస్ అభ్యర్థి అయిన సంజయ్ కుమార్ ను ప్రజలు గెలిపించారని, అంటే ఇది సంజయ్ వ్యక్తిగత గెలుపు కాదని, కేసీఆర్ గెలుపుగా చూడాలని సూచించారు. నాయకులు పార్టీ మారినంత మాత్రానా బీఆర్ఎస్ పార్టీకి వచ్చే నష్టం ఏమీ లేదని, బీఆర్ఎస్ కార్యకర్తలు పటిష్టంగా ఉన్నారని తెలిపారు. రానున్న రోజుల్లో గులాబీ జెండాను ఎగరేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, జగిత్యాల జిల్లా పార్టీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, జగిత్యాల జిల్లా పరిషత్ మాజీ చైర్ పర్సన్ దావ వసంత, మాజీ మార్కెట్ చైర్మన్ లోక బాపి రెడ్డి, దావా సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## కళ్ళకు గంతలు కట్టుకొని సమగ్ర శిక్ష ఉద్యోగుల నిరసన



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ జిల్లా కేంద్రంలో గల ఎన్టీఆర్ చౌరస్తా వద్దగల ధర్నా చౌక్ లో సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో 9వ రోజు సమ్మెలో భాగంగా కళ్ళకు గంతలు కట్టుకుని వినూత్నంగా నిరసన వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు రాజు మాట్లాడుతూ తమ న్యాయపరమైన డిమాండ్ల సాధన కొరకు తొమ్మిది రోజులుగా నిరసనలు సమ్మె చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవట్లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా తొమ్మిది రోజుల నుంచి కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో బోధన నిలిచిపోయినా కల్లుండి చూడలేని కబోదిలా ప్రభుత్వం వ్యవహరిస్తుందని, అందుకే తాము కళ్ళకు గంతలు కట్టుకుని నిరసన చేస్తున్నామని, ఇకనైనా తమ న్యాయపరమైన డిమాండ్ రెగ్యులరైజేషన్ సత్వరమే చేయాలని కోరారు. ఈ దీక్షలకు సంఘీభావం తెలుపడానికి విచ్చేసిన తపస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బట్టు బద్రీనాథ్ మాట్లాడుతూ సమగ్ర శిక్ష ఉద్యోగుల న్యాయపరమైన డిమాండ్ల సాధనకు తపస్ ఉపాధ్యాయ సంఘం అండగా ఉంటుందని తెలియజేశారు. ఈ దీక్ష శిబిరానికి విచ్చేసి సంఘీభావం తెలియజేసిన టి ఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సత్యానంద్ మాట్లాడుతూ పోరాటాలకు చిరునామా టీఎస్ యుటిఎఫ్ అని, మీ న్యాయపరమైన కోరికల సాధనకు అవసరమైన సందర్భంలో టిఎస్ యుటిఎఫ్ ప్రత్యక్ష పోరాటానికైనా సిద్ధమని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తపస్ జిల్లా నాయకులు కిషన్, నరసయ్య, యుటిఎఫ్ నాయకులు రమేష్, సాయన్న, పి ఆర్ టి యు ఆలూరు మండలం ప్రధాన కార్యదర్శి శివప్రసాద్, సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ విజయ్, ప్రధాన కార్యదర్శి భూపేందర్, మహిళా అధ్యక్షురాలు గంగామణి, నాయకులు ప్రకాష్, అప్సర్, రవి కిరణ్, జాన్, సత్యపాల్, గంగాధర్, ప్రభు, రమేష్, రాణి, సుప్రజా, పద్మ తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్య సాధనకు ప్రతి ఒక్కరు సమిష్టిగా కృషి చేయాలి

### సింగరేణి సిఎండి ఎన్ బలరాం

### కేకే ఓసిపి ని సందర్శించిన సీఎండి

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

సింగరేణి యాజమాన్యం నిర్దేశించిన ఉత్పత్తి ఉత్పాదక లక్ష్యాలను చేరుకోవడానికి ప్రతి ఒక్కరు సమిష్టిగా కృషి చేయాలని సింగరేణి చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ ఎన్ బలరాం సూచించారు. ఆదివారం ఆయన ఏరియా జిఎం జి దేవేందర్ తో కలిసి ఏరియాలోని కేకే ఓసిపి ని సందర్శించారు. ఈ సందర్భంగా ఏరియా జిఎం జి దేవేందర్ సిఎండి కి ఘన స్వాగతం పలుకుతూ, మొక్కలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన పలు విషయాలపై సంబంధిత అధికారులకు తగు సలహాలు, సూచనలు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ఎల్లప్పుడూ రక్షణతో కూడిన ఉత్పత్తిని సాధించాలని సూచించారు. అనంతరం ఆయన ఏరియాలోని రామకృష్ణాపూర్ పట్టణంలో గల సింగరేణి ఏరియా ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన వార్డులను తనిఖీ చేసి, ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు అందుతున్న వైద్య శాఖలను అడిగి తెలుసుకున్నారు. రోగులకు మెరుగైన వైద్య చికిత్స అందించాలని ఈ సందర్భంగా సంబంధిత వైద్య సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో శ్రీరాంపూర్ ఏరియా జిఎం సూర్యనారాయణ, కేకే ఓసిపి ప్రాజెక్ట్ అధికారి మల్లయ్య, ఆసుపత్రి వైద్యులు, అధికారులు పాల్గొన్నారు.



TIMES OF VARTHA (16-12-2024)MADK_times of varha main (13-2).qxd 12/16/2024 6:03 AM Page 4



# డిమాండ్ల సాధనకు సిఐటియు ఆధ్వర్యంలో సంతకాల సేకరణ

**ముఖ్యమంత్రికి సంతకాల సేకరణను విజయవంతం చేయండి**

**ఎస్సిఈయు నాయకులు ఎస్ వెంకటస్వామి, అల్లి రాజేందర్**

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-




సింగరేణి కార్మికుల సొంత ఇంటి కల సాకారం, పెర్క్స్ పై ఐటి మాఫీ, మారు పేర్ల తదితర డిమాండ్ల సాధనకై సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్(సిఐటియు) ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రికి సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టడం జరిగిందని, ఈ కార్యక్రమాన్ని కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని, విజయవంతం చేయాలని యూనియన్ బ్రాంచ్ అధ్యక్షుడు ఎస్ వెంకట్ స్వామి, ఏరియా కార్యదర్శి అల్లి రాజేందర్ లు కోరారు. ఆదివారం జిల్లాలోని రామకృష్ణాపూర్ పట్టణం లోని యూనియన్ కార్యాలయం నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వాల్ పోస్టర్ విడుదల చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ, ఎన్నో రోజులుగా సొంతింటి కల, పెర్క్స్ పై ఐటి మాఫీ, మారు పేర్ల అంశాలపై సిఐటియు కల్పించిన అవగాహనతో ఎన్నికలలో అన్ని యూనియన్లు ఈ అంశాలపై మ్యానిఫెస్టోలో పెట్టడం జరిగిందని, చివరకు కోల్ బెల్ట్ ప్రాంత ఎమ్మెల్యేలు, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సైతం ఈ అంశాల మీద స్పందించడం జరిగిందని గుర్తు చేశారు. వీటిని నెరవేర్చే విధంగా సంతకాల సేకరణ కార్యక్రమం చేయడం జరుగుతుందని, కార్మికులందరూ ఈ కార్యక్రమంలో ప్రత్యక్షంగా పాలు పంచుకోవాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా రిటైర్డ్ అయినా అవబోతున్న కార్మికులు క్వార్టర్లు ఖాళీ చేయకుండా ఎవరి క్వార్టర్ వారికే వస్తుందని ఆశగా ఎదురు చూస్తూ, గ్రాట్యూటి తీసుకోకుండా ఉండడం మూలంగా నష్టపోతున్నారని, మరి కొందరైతే వచ్చిన డబ్బులతో ఇల్లు సైతం కట్టుకోలేకపోతున్నారన్నారు. కార్మికుల చివరి మూడు నెలలు ఆదాయపన్నుతో సగం జీతం ఐటీ పేరుపై కోల్పోతున్నారని తెలిపారు. ఈ రెండిటిని కార్మికుల సొంతింటి కలను నెరవేర్చడంతో మంగళం పాడవచ్చునన్నారు. అదేవిధంగా మారుపేర్ల సమస్యను సైతం పరిష్కరించి, విజిలెన్స్ పేరుతో పెండింగ్లో ఉన్న కేసులన్నింటికి ఉద్యోగాలు వచ్చేలా చేయాలని కోరారు. సంతకాల సేకరణ కార్యక్రమంలో యూనియన్ లకు అతీతంగా కార్మికులందరూ స్వచ్ఛందంగా పాల్గొని, మద్దతు తెలుపాలని పిలుపునిచ్చారు. అప్పటికీ సమస్యలు పరిష్కారంపై స్పష్టమైన హామీ రాకపోతే అన్ని యూనియన్లను సైతం కలుపుకునేలా కార్యక్రమం రూపకల్పన చేసి, ముందుకు వెళ్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ ఉపాధ్యక్షులు రామగిరి రామస్వామి, వడ్లకొండ ఐలయ్య, ఏరియా వర్క్ షాప్ పిట్ కార్యదర్శి భేతి భరత్, కాసీపేట 2 గని అసిస్టెంట్ పిట్ కార్యదర్శి ధనిశెట్టి సురేష్, ఏరియా ఆర్గనైజర్ లు ఆదర్శ్, చైతన్య రెడ్డి, లింగంపల్లి రమేష్ లు పాల్గొన్నారు.

## అమెరికాలో మరో తెలుగు యువతి మృతి..



అమెరికాలో మరో తెలుగు యువతి మృతి చెందింది. రోడ్డు ప్రమాదంలో గుంటూరు జిల్లా తెనాలికి చెందిన సూరే నాగశ్రీవందన పరిమళ(26) అనే యువతి మరణించింది. వ్యాపారి గణేష్, రమాదేవి దంపతుల కూతురు పరిమళ.. ఎంఎస్ చేయడానికి 2022లో అమెరికా వెళ్లింది. అక్కడి టెన్నెసీ రాష్ట్రంలో ఉంటూ ఎంఎస్ చదువుతున్న పరిమళ.. గత శనివారం రాత్రి కారులో ప్రయాణిస్తుండగా రోడ్డు ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. ఓ ట్రక్కు, కారును ఢీ కొట్టినట్లు సమాచారం. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడి యువతి చనిపోగా.. కారులో ప్రయాణిస్తున్న నికిత్, పవన్ అనే మరో ఇద్దరు కూడా గాయపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు.. సంఘటనాస్థలానికి చేరుకుని గాయపడిన వారిని ఆస్పత్రికి తరలించారు. యువతి మృతదేహాన్ని తెనాలికి పంపించేందుకు తానా ప్రతినిధులు ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తోంది.

## కాంగ్రెస్‌లోకి మల్లు నందిని విక్రమార్క సమక్షంలో భారీ చేరికలు

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని



చింతకాని మండలం కొదుమూరు,వందనం గ్రామాల్లో శనివారం రాత్రి బిఆర్ఎస్ పార్టీ మరియు వివిధ పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీలోకి భారీ ఎత్తున డీప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క సతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని విక్రమార్క సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరారు వారికి ఈ సందర్భంగా పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం నందిని విక్రమార్క మాట్లాడుతూ మధిర అంటే భట్టి విక్రమార్క అని మధిర నియోజకవర్గాన్ని తెలంగాణ రాష్ట్రానికి ఒక మోడల్ గా తీర్చి దిద్దుతున్నారని భట్టి చేపడుతున్న అభివృద్ధిని చూసి ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలోకి ప్రజలు స్వచ్ఛందంగా చేరుతున్నారని వారికి అండగా ఉంటామని చెప్పారు . కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ , జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్యతో పాటు వివిధ హోదాల్లో ఉన్న కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు అనుబంధ సంఘాల నాయకులు, ప్రజా ప్రతినిధులు ,కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## కంఠమహేశ్వర స్వామి 16 రోజుల పండుగ వేడుకలు...!



టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి



మహబూబాబాద్ జిల్లా చిన్నగూడూరులో కంఠమహేశ్వర స్వామి 16 రోజుల పండుగ వేడు కలు ఘనంగా జరిగాయి. గౌడ సొసైటీ అధ్యక్షులు గాడిపెల్లి నరసయ్య,ఉపాధ్యక్షులు గాడిపెల్లి వెంకన్నలు స్వామివారి కల్యాణం మహోత్సవ సందర్భంగా పోసిన వడిబాల బియ్యాన్ని పరమాన్నంగా వండగా పూజారి ఏనూటి ఏకాంబరం కంఠమహేశ్వర స్వామికి నైవేద్యంగా సమర్పరిచారు.గౌడ కులస్తులు గుడి చుట్టూ ప్రదక్షిణలు చేసి పసుపు కుంకుమలతో స్వామి వారికి కొబ్బరికాయలు సమర్పించి పూజలు నిర్వహించి మైసమ్మ,ఎల్లమ్మ తల్లులకు కోళ్లనుబలిఇచ్చారు.అనంతరం మహిళలు గంపలు ఎత్తుకొని కుటుంబ సభ్యులతో కలిసి వనభోజనాలకు బయలుదేరి పచ్చని చెట్ల కింద భోజనాలు చేసి ఆటపాటలతో పండుగ వేడుకలను సంబరంగా జరుపుకున్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

**బెల్లంపల్లి డిప్యూటీ తహశీల్దార్ కల్పన**

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



విద్యార్థులకు మంచి విద్యుత్ తో పాటు పౌష్టికమైన, నాణ్యమైన భోజనం అందించాలని బెల్లంపల్లి మండల డిప్యూటీ తహసిల్దార్ కల్పన తెలిపారు. ఆదివారం జిల్లాలోని బెల్లంపల్లి పట్టణంలో కల తెలంగాణ గురుకుల మైనార్టీ పాఠశాల, కళాశాలలో నూతన ఆహారం మెనూ ను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె డైనింగ్ హాల్, వంట గది పాఠశాల కళాశాల లను పరిశీలించి, విద్యార్థులతో ముచ్చటించారు. హాస్టల్, క్యాంపస్ లను పరిశీలించి, నాణ్యమైన ఆహారం, పరిశుభ్రత నిర్వహణలో సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థితో కలిసి భోజనం చేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రభుత్వం నూతనంగా మెస్ చార్జీలను, కాస్మెటిక్ చార్జీలను పెంచడం జరిగిందని, విద్యార్థులు గొప్పగా చదివి, ఉన్నతంగా ఎదగాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకర్షించాయి. ఈ కార్యక్రమంలో విద్యాలయం ప్రిన్సిపాల్ ఎండి నీలు, సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పర్యావరణ యజ్ఞానికి 'బలరాము'డి చిరుచేయూత

- ఒకే ఒక్కడు... 18,500 మొక్కలు
- జైపూర్ ఎస్టిపిపిలో 209 మొక్కలు నాటిన సిఎండి బలరాం

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-





తెలంగాణ ట్రీ మ్యాన్ అవార్డు గ్రహీత, సింగరేణి సిఎండి ఎన్ బలరామ్ ఆదివారం జిల్లాలోని జైపూర్ సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రంలో స్వయంగా పార పట్టుకుని, 209 మొక్కలను నాటి, పర్యావరణ స్ఫూర్తిని చాటారు. దీనితో ఆయన రికార్డు స్థాయిలో 18, 500 మొక్కలు నాటడం పూర్తి చేశారు. దేశంలో ఈ విధంగా ఒక అత్యున్నత అధికారిగా ఉంటూ, వేలాది మొక్కలు నాటిన ఘనత సిఎండి ఎన్ బలరామ్ కే దక్కుతుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కర్బన ఉద్గారాలు పెరిగి గ్లోబల్ వార్మింగ్ కు దారి తీస్తున్న క్రమంలో వరదలు, కరవు లాంటి ప్రకృతి విపత్తులు తరచూ సంభవిస్తున్నాయని, ఇకనైనా మానవాళి మేల్కొని, మొక్కలు నాటుతూ, భూమాతను రక్షించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ నేపథ్యంలో తాను స్వయంగా ఇప్పటివరకు ఆరు జిల్లాలలో 40 చోట్ల పైగా మొక్కలను పెద్ద సంఖ్యలో నాటానని, ఇందులో 35కు పైగా మినీ ఫారెస్టులుగా పెరుగుతున్నాయన్నారు. ఇది తనకు ఎంతో సంతృప్తిని కలిగిస్తుందని, ముఖ్యంగా నాటిన మొక్కల్లో 90 శాతంపైగా వృక్షాలుగా మారడం ఆనందంగా ఉందని తెలిపారు. ప్రతి ఒక్కరూ కనీసం మూడు మొక్కలు నాటాలని, వాటిని పెంచాలని సూచించారు. కాగా సిఎండి బలరాం ఐదేళ్ల క్రితం ఈ మొక్కలు నాటే మహా యజ్ఞానికి స్వీకారం చుట్టారు. 2019 జూన్ 5న ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా 108 మొక్కల్ని కొత్తగూడెం బంగ్లోస్ ఏరియాలో నాటడంతో ఈ ప్రస్థానం ప్రారంభమైంది. అప్పటి నుండి ఆయన సింగరేణి వ్యాప్తంగా అన్ని ఏరియాల్లో ఖాళీ ప్రదేశాల్లో ప్రతి ఏడాది మొక్కలు నాటుతూ వస్తున్నారు. ఈ ఏడాది అక్టోబర్ నాటికి ఆయన 18, 291మొక్కలు నాటారు. ఆదివారం ఆయన సింగరేణి థర్మాలు విద్యుత్ కేంద్రాన్ని సందర్శించిన సందర్భంగా అక్కడి ఖాళీప్రదేశంలో మరో 209 మొక్కలు నాటి 18,500 మైలురాయిని చేరుకున్నారు. తాను నాటిన మొక్కల ప్రదేశాలు అన్నింటికీ ఆయన జియో టాగింగ్ చేశారు. నిత్యం ఆ మొక్కలు ఎలా పెరుగుతున్నాయనేది తన కార్యాలయంలో జియో టాగింగ్ ద్వారా పరిశీలిస్తుంటారు. నేడు ప్రపంచానికి యుద్దాల కన్నా పర్యావరణ విధ్వంసం వల్లనే ప్రమాదం ఎక్కువగా ఉందని, కనుక ప్రతి ఒక్కరు మొక్కలు నాటడం పై శ్రద్ధ వహించాలని భూమాతను రక్షించుకోవడానికి నడుం కట్టాలని ఆయన పిలుపునిచ్చారు.

## గ్రూప్-2 పరీక్షా కేంద్రాలను పరిశీలించిన రామగుండం సిపి

- కమీషనరేట్ పరిధిలో ప్రశాంత వాతావరణంలో మొదలయిన పరీక్ష
- పరీక్ష కేంద్రాల వద్ద సెక్షన్163 బిఎన్ఎస్ఎస్ అమలు
- పరీక్షా కేంద్రాల వద్ద పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు
- కమీషనర్ ఎం శ్రీనివాస్ ఐపిఎస్, ఐజి

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఆదివారం, సోమవారం టిజిపిఎస్సి ఆధ్వర్యంలో జరుగుతున్న గ్రూప్ -2 పరీక్షల నేపథ్యంలో రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్ ఐపిఎస్, ఐజి పెద్దపల్లి జోన్ పరిధిలోనీ గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మంచిర్యాల జోన్ పరిధిలోని మంచిర్యాల పట్టణం లోని ఆర్బిహెచ్వి పాఠశాల, ఎస్ఆర్ఆర్ జూనియర్ కళాశాల, వేంపల్లి, తదితర పరీక్ష కేంద్రాలను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించారు. ఈసందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్ల గురించి, పరీక్ష అనంతరం ఎగ్జామ్స్ షీట్స్ స్ట్రాంగ్ రూమ్ తరలింపు గురించి పోలీస్ అధికారులకు సిబ్బందికి తగు సూచనలు, సలహాలు చేశారు. ఈసందర్భంగా రామగుండం సిపి మాట్లాడుతూ, రామగుండం కమీషనరేట్ పరిధిలో 66 పరీక్ష కేంద్రాల వద్ద మరియు 15 రూట్స్ లలో 411 మంది సిబ్బంది, అధికారులతో ప్రతి పరీక్షా కేంద్రం వద్ద, రూట్స్ లలో, పరీక్ష ముందు ప్రశ్న పత్రాలు తీసుకుపోవడం, అనంతరం జవాబు పత్రాలు స్ట్రాంగ్ రూమ్ లకు తరలింపు కు అర్మడ్ సిబ్బంది తో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు సీపీ గారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల డిసిపి ఏ భాస్కర్ ఐపిఎస్, గ్రూప్ -2 పరీక్ష పోలీస్ నోడల్ అధికారి, అడిషనల్ డిసిపి అడ్మిన్ సి రాజు, మంచిర్యాల ఏసిపి ఆర్ ప్రకాష్, ట్రాఫిక్ ఏసిపి నర్సింహులు, గోదావరిఖని 1 టౌన్ ఇన్స్పెక్టర్ -2 రవీందర్, మంచిర్యాల పట్టణ ఇన్స్పెక్టర్ ప్రమోద్ రావు, లక్షెట్టిపేట్ సీఐ నరేందర్, మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ నరేష్ కుమార్, మంచిర్యాల ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ, ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, హాజీపూర్ ఎస్ఐ సురేష్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## సమర్ధవంతంగా గ్రూప్ 2 పరీక్షలను నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

జిల్లాలో డిసెంబర్ 15, 16 న జరుగుచున్న గ్రూప్ 2 పరీక్షలను సమర్ధవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ఆర్బిహెచ్వి, కార్మల్ కాన్వెంట్ పాఠశాలలో ఏర్పాటు చేసిన గ్రూప్ 2 పరీక్ష కేంద్రాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, జిల్లాలో 48 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సౌకర్యాలు అన్ని కల్పించడం జరిగిందని, జిల్లాలో పరీక్షలు ప్రశాంతంగా కొనసాగుతున్నాయని తెలిపారు. ఆదివారం జరిగిన పరీక్షకు 14 వేల 951 మంది అభ్యర్థులు హాజరు కావలసి ఉండగా ఉదయం పరీక్షకు 7 వేల 446 మంది అభ్యర్థులు, సాయంత్రం పరీక్షకు 7 వేల 363 మంది అభ్యర్థులు హాజరయ్యారన్నారు. పరీక్ష కేంద్రంలోనికి సెల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ పరికరాలు, షూ లు అనుమతించడం జరగదని, అభ్యర్థులు పరీక్ష సమయానికి గంట ముందే పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని తెలిపారు. ఉదయం పరీక్షకు 9:30 గంటలకు, మధ్యాహ్నం పరీక్షకు 2.30 గంటలకు గేట్లు మూసి వేయడం జరుగుతుందని, తదుపరి ఎవరిని అనుమతించడం జరగదని సూచించారు. పరీక్షలు ప్రశాంతంగా జరిగేలా అధికారులు సమన్వయంతో పని చేయాలని, కేటాయించిన విధులను బాధ్యతాయుతంగా నిర్వహించాలని, పరీక్ష కేంద్రాలకు సకాలంలో చేరుకోవాలని తెలిపారు. ఈకార్యక్రమంలో సంబంధింత అధికారులు పాల్గొన్నారు.

## అమరవీరుల స్థూపానికి నివాళులర్పించిన బిజెపి నాయకులు కోనేరు శశాంక్..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ శివారులోని కోయగుట్ట చౌరస్తాలోని అమరవీరుల స్థూపానికి ఆదివారం బిజెపి నాయకుడు కోనేరు శశాంక నివాళులర్పించారు. బిజెపిలో చేరిన తర్వాత మొట్టమొదటి సారి నియోజకవర్గానికి వచ్చిన ఆయనకు కార్యకర్తలు ఘనస్వాగ తం పలికారు. ఈ కార్యక్రమంలో బిజెపి అసెంబ్లీ కన్వీనర్ గుడిగుట్ల శ్రీనివాస్ గుప్తా, నాయకులు శంకర్ గౌడ్ ,కొనాల గంగారెడ్డి, హరికృష్ణ ,శంకర్ ,సాయిలు, తదితరులు, పాల్గొన్నారు.

## బహుజన యుద్ధ వీరుడు సర్వాయి పాపన్న

టైమ్స్ ఆఫ్ వార్త - నాగారం



బహుజన విప్లవ యుద్ధ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని ప్రముఖ సినీ హీరో పంజాల జైహింద్ గౌడ్, పరిటాల రవి కుమార్ గౌడ్‌లు అని అన్నారు. తెలంగాణ గౌడ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పులుసు వెంకన్న గౌడ్ ఆధ్వర్యంలో ఆదివారం నాగారం మండల పరిధిలోని పస్తాల గ్రామంలో విగ్రహ భూమి పూజ మహోత్సవ కార్యక్రమంని ఘనంగా నిర్వహించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న యుద్ధ వీరుడు , విప్లవ యోధుడు అని అన్నారు. ఆయన ఆశయ సాధన కు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గౌడ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మొలకపూరి శ్రీకాంత్ గౌడ్ , పొదిలి రమేష్, గిలకత్తుల రాము, ప్రజా గాయకులు రమేష్ పొదిల రమేష్ జలగం అబ్బయ్య లోడే రమేష్ వడ్లకొండ వెంకన్న వడ్లకొండ రాములు చిత్తలూరి రమేష్ జక్కి లింగయ్య పులుసు సోమయ్య, మద్దెల భద్రయ్య ఆకుల ప్రతాప్ మల్యాల అశోక్ మొగల గానీ అనిల్ బండ గొర్ల కుమారస్వామి, సుధాకర్, అంజయ్య శీను ,కాశీం సాయి వెంకన్న, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ మెగా లోక్ అదాలత్‌లో 9642 కేసులు పరిష్కారం

### రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్ ఐపిఎస్, ఐజి

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధిలో శనివారం నిర్వహించిన జాతీయ మెగా లోక్ అదాలత్ లో మొత్తం 9642 కేసులు పరిష్కరించబడినవని, 82 సైబర్ క్రైమ్ కేసులలో బాధితులకు 8,58,716 రూపాయలు తిరిగి అందజేయడం జరిగిందని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్ ఐపిఎస్, ఐజి ఆదివారం ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆదివారం జరిగిన జాతీయ మెగా లోక్ అదాలత్ సందర్భంగా రామగుండం కమిషనరేట్ పెద్దపల్లి, మంచిర్యాల జోన్ పరిధిలో ఉన్న వివిధ పోలీస్ స్టేషన్లలో నమోదై అండర్ ఇన్వెస్టిగేషన్, కోర్టు విచారణలో ఉన్న (కాంఫౌండబుల్) ఐపిసి కేసులు 784 పరిష్కరించడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా డ్రంక్ అండ్ డ్రైవ్, ఎంవి ఆక్ట్ కేసులు, ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన కేసులు 3045 సైతం పరిష్కరించడం జరిగిందన్నారు. డిసాస్టర్ మేనేజ్మెంట్ ఆక్ట్ కేసులు 428, ఇ-పెట్టి కేసులు, బహిరంగ ప్రదేశంలో మద్యం సేవించిన తదితర పెట్టి కేసులు 5385, మొత్తం కేసులు 9642 మెగా లోక్ అదాలత్ లో పరిష్కరించబడినాయని వివరించారు. రామగుండం పోలీస్ కమీషనరేట్ పోలీస్ అధికారులు, కోర్టు సిబ్బంది గత 15 రోజుల నుండి కేసులలో ఉన్న కక్షిదారులను స్వయంగా కలిసి, రాజీ మార్గం రాజ మార్గమని, లోక్ అదాలత్ తో సత్వర న్యాయం జరుగుతుందని, ఇరు వర్గాలకు న్యాయం జరుగుతుందని అవగాహన కల్పించినందున లక్ష్యాన్ని మించి కేసులు పరిష్కరించబడినాయని తెలిపారు. కేసుల పరిష్కారానికి కృషి, రాష్ట్రంలో మంచి స్థానంలో నిలిచినందుకు రామగుండం పోలీస్ కమిషనరేట్ అధికారులను, సిబ్బందిని ఆయన అభినందించారు. త్వరలో కోర్టు సిబ్బందికి, ప్రతిరోజు మానిటర్ చేసిన అధికారులకు, త్వరలో రివార్డ్స్ అందజేస్తామని తెలిపారు. కమిషనరేట్ లో వివిధ సమావేశాలు ఏర్పాటు చేస్తూ, లోక్ అదాలత్ విజయవంతం కావడానికి కృషి చేసిన రెండు జోన్ ల ప్రధాన న్యాయమూర్తి లకు, జిల్లా న్యాయ సేవాధికార సంస్థకు పోలీస్ శాఖ తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రతిరోజు శాంతి భద్రతల సమస్యలను పరిరక్షిస్తూ, అదేవిధంగా కోర్టు డ్యూటీ విధులను పర్యవేక్షిస్తూ, లోక్ అదాలత్ విజయవంతం కావడానికి కృషిచేసిన అధికారులు, సిబ్బంది తదితరులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు.

## ఘనంగా బిజెపి జిల్లా అధ్యక్షుడు రఘునాథ్ వెరబెల్లి జన్మదిన వేడుకలు

### మెగా రక్తదానం శిబిరం నిర్వహణ

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-





భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు రఘునాథ్ వెరబెల్లి జన్మదిన వేడుకలు ఆదివారం జిల్లావ్యాప్తంగా బిజెపి శ్రేణులు, ఆయన అభిమానులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలో బిజెపి పడల కమిటీ ఆధ్వర్యంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సహకారంతో పట్టణంలోని ఎఫ్సీఏ ఫంక్షన్ హాల్ లో రఘునాథ్ వెరబెల్లి జన్మదినాన్ని పురస్కరించుకొని మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి కార్యకర్తలు, ఆయన అభిమానులు పెద్ద ఎత్తున రక్తదాన కార్యక్రమంలో పాలు పంచుకొని రక్త దానం చేశారు. అనంతరం కార్యకర్తలు , అభిమానుల సమక్షంలో రఘునాథ్ వెరబెల్లి కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచి పెట్టి, జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి శ్రేణులు పెద్ద ఎత్తున ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం రఘునాథ్ వెరబెల్లి మాట్లాడుతూ, తనకు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. అత్యవసర రక్తం అవసరం ఉన్నవారికి సహాయం చేయాలనే ఉద్దేశ్యంతో బిజెపి కార్యకర్తలు, బిజెపి శ్రేణులు రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. బిజెపి పార్టీ సేవా కార్యక్రమాలు చేయడంలో ముందుంటుందని, ఎప్పుడు ఎవరికి అవసరం ఉన్నా తమ వంతు సహాయ సహకారాలు అందిస్తూ, సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు వంగపల్లి వెంకటేశ్వరరావు, రజనీష్ జైన్, పెద్దపల్లి పురుషోత్తం, గాజుల ముఖేష్ గౌడ్, ఎనగందుల కృష్ణమూర్తి, బింగి ప్రవీణ్, సత్రం రమేష్, గడ్డం స్వామి రెడ్డి, మాదవరపు వెంకటరమణరావు, హరి గోపాల్ లు పాల్గొన్నారు.

## జిహెచ్ఎంసి అధికారుల నిర్లక్ష్యంతో నిండు ప్రాణం బలి

### బాధిత కుటుంబానికి న్యాయం, నష్టపరిహారం చెల్లించాలి

### ఎమ్మెల్యే కృష్ణా రావు

### ఎన్నిసార్లు ఫోన్ చేసిన స్పందించని జిహెచ్ఎంసి కమిషనర్..

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



కూకట్ పల్లి నియోజకవర్గం ఫతే నగర్ డివిజన్ ఇందిరాగాంధీ పురం నాళలో పడి కొట్టుకపోయేన బాలుడు హుస్సేన్ సాగర్ లో లభ్యమైన బాలుడి మృత దేహం,సంఘటన స్థలానికి చేరుకొని బాధిత కుటుంబానికి 20 వేల ఆర్థిక సాయం చేసిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు , కార్పొరేటర్లు సతీష్ గౌడ్, ఆవుల రవీందర్ రెడ్డి,జిహెచ్ఎంసి అధికారుల నిర్లక్ష్యం వల్లే బాలుడు నాలతో పడి చనిపోయాడు, ఎమ్మెల్యేకృష్ణా రావు ఎన్నిసార్లు ఫోన్ చేసిన స్పందించని జిహెచ్ఎంసి కమిషనర్,బాధిత కుటుంబానికి న్యాయం, నష్టపరిహారం చెల్లించాలి - ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు...

## వెయ్యి గొంతులు లక్ష డప్పులతో జనవరి 21న మాదిగల మరో దండోరా..

### ఎమ్మార్పీఎస్ కామారెడ్డి జిల్లా పర్యవేక్షకులు మంథని సామెల్ మాదిగ.

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ మండల కేంద్రంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో ఆదివారం ఎమ్మార్పీఎస్ నాయకుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కామారెడ్డి జిల్లా పర్యవేక్షకులు మంథని సామ్యూల్ మాదిగ హాజరైయ్యారు.ఆయన మాట్లాడుతూ...సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారంగా ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ అమలు కోసం మాదిగలు ఉపకులాలు మరో పోరాటానికి సిద్ధం కావాల్సిన అవసరం ఆసన్నమైందని గుర్తు చేశారు.వెయ్యి గొంతులు లక్ష డప్పులతో జనవరి 27 నా మాదిగ ల మరో దండోరా వర్గీకరణ ఆగదని అందుకు యావత్తు మాదిగ జాతి సిద్ధం కావాలని పిలుపునిస్తున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గరుగళ్ళ బాలరాజు. డాకయ్య. ఎర్రవట్టి పోశి రాం.కోటగిరి సతీష్. బోర్లం రమేష్. దొబ్బల గంగాధర్. బంగారు రవి. మెక్కా సాయిస్టూడెంట్ ఆర్గనైజేషన్జిల్లా అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## పిడిఎస్ బియ్యం స్వాధీనం చేసుకున్న టాస్క్ పోర్స్ పోలీసులు



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

ఆటో ట్రాలీలో అక్రమంగా రవాణా చేస్తున్న 12 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యాన్ని టాస్క్ పోర్స్ పోలీసులు ఆదివారం స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా టాస్క్ ఫోర్స్ సిఐ రాజ్ కుమార్ మాట్లాడుతూ, రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్, ఐపీఎస్, ఐజి ఆదేశాల మేరకు టాస్క్ ఫోర్స్ ఎస్ఐ లచ్చన్న, సిబ్బంది జిల్లాలోని జన్నారం పోలీస్ స్టేషన్ పరిధిలో కలమడుగు కొమురం భీం చౌరస్తా నుండి ఇంద్రవెల్లి వైపుగా వెళ్తున్న ఆటో ట్రాలీ (ఏపి 01వై 5675) వాహనం ద్వారా పిడిఎస్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్న వ్యక్తిని అదుపులో తీసుకొని, ఆటో ట్రాలీ లో తరలిస్తున్న 12 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యాన్ని స్వాధీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు. వాటి విలువ సుమారు 36 వేల రూపాయలు ఉంటుందన్నారు. ఈ మేరకు నిందితుడు మందపల్లి గ్రామం, జన్నారం నకు చెందిన గుర్రాల రాజేందర్ (24) పై కేసు నమోదు చేసి, స్వాధీనం చేసుకున్న బియ్యాన్ని, నిందితుడిని తదుపరి విచారణ నిమిత్తం జన్నారం పోలీస్ స్టేషన్ కు తరలించడం జరిగిందని తెలిపారు.

## దత్తాత్రేయ విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం

### పాల్గొన్న రాష్ట్రవ్యవసాయసలహాదారులు పోచారం శ్రీనివాస్ రెడ్డి




టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గం కోటగిరి మండల పరిధిలోని బస్వపూర్ గ్రామంలో దత్త జయంతి సందర్భంగానూతనంగా నిర్మించిన దత్తాత్రేయమందిరంలో వైభవంగాజరిగినవిగ్రహప్రతిష్టాపన మహోత్సవంలో పాల్గొన్నతెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులుపోచారంశ్రీనివాసరెడ్డి ,రాష్ట్ర అగ్రోస్ ఛైర్మన్ కాసుల బాలరాజు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి దత్తత్రేయ స్వామి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, ప్రజలకు దత్తత్రేయ జయంతిశుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కోటగిరిమండలప్రజాప్రతినిధులు, నాయకులు,కార్యకర్తలు,తదితరులు ,పాల్గొన్నారు.

## పలు శుభ కార్యక్రమాలలో పాల్గొన్న పోచారం

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ నియోజకవర్గ పరిధిలో పలు వివాహది శుభకార్యలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి , రాష్ట్ర అగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ బాలరాజు .వర్ని మండలం కేంద్రంలోని సిసిడి పంక్షన్ హాల్ లో రుద్రుర్ మండలం అంబేంవాస్తవ్యులుఅంబంజమున రాణి - మోహన్ యాదవ్ ల కుమారుడు సాయి సుప్రదీప్ యాదవ్ వివాహానికి హాజరై నూతన వధూవరులు సాయి సుప్రదీప్ మానస లను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.వర్ని మండల కేంద్రంలోని వి ఎమ్ ఆర్ పంక్షన్ హాల్ లో శ్రీనగర్ వాస్తవ్యులు ఉమ్మడి వర్ని మండల మాజీ జడ్పీటీసీ కి. శే. బండ్ల వేంకటేశ్వరరావు కుమారుడు కుంజునాథ్ - యశిక లవివాహ నిచ్చితార్థానికిహాజరైశుభాకాంక్షలు తెలిపారు .ఈ శుభకార్యాలలో వర్ని, రుద్రుర్ ప్రజాప్రతినిదులు, నాయకులు, పాల్గొన్నారు.

## టిటిడి ఆవరణలో నిత్య అన్నదానసత్రాన్ని ప్రారంభం

### రాష్ట్రవ్యవసాయసలహాదారులు పోచారం శ్రీనివాస్ రెడ్డి..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ నియోజకవర్గం బీర్కూరు మండలం తిమ్మాపూర్ శివారు తెలంగాణ తిరుమల దేవస్థానము (టీటీడీ) శ్రీలక్ష్మీ గోదా సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాస రెడ్డి , రాష్ట్ర అగ్రోస్ ఛైర్మెన్ కాసుల బాలరాజు , ఆలయ ధర్మకర్త పోచారం శంభు రెడ్డి. కామారెడ్డి జిల్లా రైస్ మిల్ అసోషియే షణ్ సభ్యుల సహకరంతో తెలంగాణ తిరుమల దేవస్థానములో ఏర్పాటు చేసిన నిత్య అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా నిత్య అన్నదాన కార్యక్రమానికి సహకరిస్తున్న రైస్మిల్అసోషియేషన్ సభ్యులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించి ధన్యవాదాలుతెలిపారు .అనంతరం నసురు ల్లాబాద్ మండలం నాచుపల్లి వాస్తవ్యులు నళిని - దయానంద్ జరిపించిన శ్రీలక్ష్మీ గోదా సమే త శ్రీ వెంకటేశ్వర స్వామివారి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆలయ కమిటీసభ్యులు, బీర్కూర్మండలప్రజాప్రతినిధులు, నాయకులు,భక్తులు, తదితరులున్నారు.

# ఐకమత్యంతోనే ఎస్సీ ఏబీసీడీ వర్గీకరణ

### మాదిగ, మాదిగ ఉప కులాలు ఐకమత్యంతో సాగాలి

### మాదిగల ఐక్య సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు జన్ను రాములు

జనగామ,15డిసెంబర్,టైమ్స్ ఆఫ్ వార్త:




రాష్ట్రంలో ఏబిసిడి వర్గీకరణ అమలు చేసేంతవరకు మాదిగ, మాదిగ ఉపకులాలు ఐకమత్యంతో ముందుకుసాగాలని, అందరిని సమన్వయం చేసుకుంటూ నిరంతరం ఐకమత్యంతో పోరాటం చేస్తామని మాదిగల ఐక్య సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు జన్ను రాములు అన్నారు. ఆదివారం జనగామ జిల్లా కేంద్రంలోని వైఎస్ఎస్ఆర్ భవన్ లో మాదిగ ఐక్య సంక్షేమ సంఘం జిల్లా విస్తృత స్థాయి సమావేశం గాదె సుధాకర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా గౌరవ సలహాదారు జిలకర శ్రీనివాస్, వ్యవస్థాపక అధ్యక్షులు మిద్దెపాక రవీందర్, రాష్ట్ర అధ్యక్షులు జన్ను రాములు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇమ్మడి పవిత్రం, రాష్ట్ర కమిటీ సభ్యులు మారెపల్లి ఎల్లయ్య లు హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు జన్ను రాములు మాట్లాడుతూ వర్గీకరణ రాజ్యాంగం కల్పించిన హక్కు అని అన్నారు. రాష్ట్రంలో ఏకైక అతిపెద్ద కులంగా ఉన్న మాదిగ జాతిని పార్టీలకు, సంఘాలకు అతీతంగా ఒకే వేదిక మీదికి తీసుకురావాలనే ఉద్దేశంతో సంఘం పనిచేస్తుందన్నారు. మాదిగ జాతి ఐక్యంగా ముందుకు పోతేనే ఆర్థిక, రాజకీయంగా అభివృద్ధి చెందుతుందని సామాజికంగా తగిన గుర్తింపు వస్తుందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులుగా గాదె సుధాకర్ ను నియమించారు. జిల్లా వ్యాప్తంగా మండల, గ్రామ కమిటీల ఏర్పాటుకు నేటి నుండి శ్రీకారం చుట్టామని అన్నారు. ఈ సమావేశంలో భాస్కల వెంకటయ్య, గుర్రం శీను, కొడిశాల పరశురాములు, అరవింద్, శ్రావణ్, శివకుమార్, అఖిల్, సన్నీ, గాదె శ్రీనివాస్, గాదె ఎల్లయ్య, ఎం.నివేద్, జన్ను స్వామి, అరూరి కార్తీక్, అయిత అనిల్, అరూరి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.


జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
సోమవారం, 16-12-2024


## బీబీనగర్ ఎయిమ్స్ పాలక మండలి సభ్యులుగా

# భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్‌రెడ్డి

**అంచలంచలుగా స్వశక్తితో కాంగ్రెస్‌లో ఎదిగిన చామల కిరణ్ కుమార్ రెడ్డి**

**భువనగిరి పార్లమెంట్ చరిత్రలో మొదటిసారి మూడు పార్లమెంట్ స్థాయి సంఘాలకు సభ్యులుగా ఎన్నికైన చామల కిరణ్ కుమార్ రెడ్డి**



టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి

ఉమ్మడి నల్గొండ జిల్లా భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి విద్యార్థి దశ నుండే కాంగ్రెస్ పార్టీ క్రియాశీల రాజకీయాల్లో పాల్గొని అంచలంచెలుగా ఎదిగారు. తుంగతుర్తి మండలం శాలిగౌరారం గ్రామానికి చెందిన చామల వాసుదేవ రెడ్డి, అరుణ కుమారుడు. డిప్లమా ఇన్ హొటల్ మేనేజ్మెంట్ లో పట్టా పొందిన ఆయన విద్యార్థి దశ నుండే 2005 లో యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా చురుకుగా పనిచేస్తుండతో, రాహుల్ గాంధీ టాస్క్ స్పోర్ట్స్ ఆఫ్ ఇండియా అస్సాంలో చేపట్టిన ఆమ్ ఆద్మీ సిపాయి ప్రచారంలో పాల్గొన్నారు. 2008 లో జాతీయ యువజన కాంగ్రెస్ కార్యదర్శిగా పనిచేస్తుండగానే 2017 నుండి 2021 వరకు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ కార్యదర్శిగా, 2021 లో టిపిసిసి ఉపాధ్యక్షులు మరియు మీడియా ఇన్చార్జిగా విధులు నిర్వహిస్తున్న తరుణాన, అధిష్టానం ఆదేశాల మేరకు 2024లో జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో చామల కిరణ్ కుమార్ రెడ్డి బిఆర్ఎస్, బిజెపి అభ్యర్థులపై ఘనవిజయం సాధించి భువనగిరి పార్లమెంట్ ఎంపీగా ఎన్నికై చరిత్ర సృష్టించారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో భాగంగా, తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో వచ్చిన అనంతరం రేవంత్ రెడ్డి నాయకత్వంలో నిర్వహించబడుతున్న ప్రజాపాలనలో ఆయన సహకారం ఎంతగానో ఉందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. అంతేగాక ఆల్ ఇండియా కాంగ్రెస్ పార్టీలో భువనగిరి యువ ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డికి ఉన్న ఆదరణ కనుగుణంగా కేంద్ర ప్రభుత్వం నియమించే పార్లమెంట్ కమిటీలలో కేంద్ర టెక్స్ టైల్ మంత్రిత్వ శాఖ నియమించిన సంప్రదింపుల కమిటీ సభ్యులుగా నియమితులైన విషయం తెలిసిందే. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్ స్థాయి హౌసింగ్ మరియు పట్టణ విభాగం స్టాండింగ్ కమిటీ సభ్యులుగా నియమితులయ్యారు. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం దేశంలోని 12 ఆల్ ఇండియా ఇనిస్ ట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ లలో పాలక మండళ్ల సభ్యులుగా 24 మంది లోకసభ ఎంపీలను సభ్యులుగా నియమించింది. అందులో భాగంగా తెలంగాణ రాష్ట్రంలోని బీబీనగర్ ఎయిమ్స్ పాలక మండలి సభ్యులుగా భారతీయ జనతా పార్టీ మహబూబ్ నగర్ పార్లమెంట్ సభ్యులు డీకే అరుణ, భువనగిరి పార్లమెంట్ సభ్యులు సామల కిరణ్ కుమార్ రెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకో వడం జరిగిందని పార్లమెంట్ ప్రెస్ అండ్ పబ్లికేలేషన్ విడుదల చేసిన ప్రకటనలో ప్రకటించింది. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడటంతో కేంద్ర ప్రభుత్వం బీబీనగర్ లో ప్రతిష్టాత్మకమైన ఎయిమ్స్ ను మంజూరు చేస్తూ ప్రారంభించింది. 2020 మే నెలలో ఎయిమ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ గా డాక్టర్ వికాస్ భాటియా ను నియమించింది. అతితక్కువ ధరలతో పేదలకు జాతీయస్థాయి వైద్యం అందించేందుకు కేంద్ర ప్రభుత్వం 32 డిపార్ట్మెంట్ల ద్వారా, పారామెడికల్ 8. బ్రాడ్ క్లినిక్ 15 శాఖలు, తొమ్మిది విభాగాలలో సూపర్ స్పెషాలిటీ వైద్యం, తోపాటు 109 భాగాలలో ఎయిమ్స్ డాక్టర్లు విధులను నిర్వహించాల్సి ఉంది. బీబీనగర్ ఎయిమ్స్ లో 2019 నుండి ఎంబిబిఎస్ కోర్సులు ప్రారంభమయ్యాయి. నేటి వరకు 5వ బ్యాచ్ ఎంబిబిఎస్ విద్యార్థులు విద్యుత్ అభ్యసిస్తున్నారు. కానీ విద్యార్థులకు ఏం స్థాయిలో కావలసిన మౌలిక వైద్య సదుపాయాలు వారికి అందుబాటులో లేకపో వటం తో పాటు ఆపరేషన్ థియేటర్స్ లేకపోవడ మే గాక శవాలు అందుబాటులో లేకపోవడంతో ఆయా రాం గయా రాం లాగా వైద్య విద్యార్థులు ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ స్థాయిలో వైద్య విద్యను అభ్యసించ లేకపోతున్నారని విద్యార్థులు అనేకసార్లు వాపోయారు. అంతేగాక ప్రాక్టికల్ వైద్యం కోసం భువనగిరి ఏరియా హాస్పిటల్ కు ఎయిమ్స్ విద్యార్థు లు రావడం గమనార్ధం. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం 2023లో బిఎస్సి నర్సింగ్ కోర్స్ తోపాటు, పిఎస్సి ఎ లార్డ్ హెల్త్ కోర్సులు ప్రారంభించింది. ఎయిమ్స్ లో కావాల్సిన 18 వైద్య విభాగాలలో కావలసిన ఎండి, ఎంఎస్ కోర్సులను కూడా కొనసాగిఒచాల్సి ఉంది. బీబీనగర్ లో ఎయిమ్స్ ఏర్పడిన నాటి నుండి ప్రొఫెసర్ డాక్టర్ వికాస్ భాటియా ఎగ్జిక్యూ టివ్ డైరెక్టర్‌గా ఏకధాటిగా కొన సాగడం, అనేక ఆరోపణలు అతనిపై రావడం గమనార్వం. నూతనంగా పూర్తిస్థాయిలో నిర్మించి న ఎయిమ్స్ బిల్డింగ్‌ని, గతంలో నిమ్స్ ఆస్పత్రి భవనాన్ని అస్తవ్యస్తంగా నిర్మించిన నాగార్జున కన్స్ట్రక్షన్ వారే మరోమారు చేపట్టిన ఎయిమ్స్ బిల్డింగ్ నిర్మాణా లలో ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ డాక్టర్ భాటియా ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ కేంద్రానికి నివేదికలు పంపించిన దాఖలా లేవని వైద్య నిపుణులు ఆరోపిస్తున్నారు. ఈ నేపద్యంలో బీబీనగర్ ఎయిమ్స్ పాలకమండలి సభ్యులుగా నియమితులైన భువనగిరి ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డి తమ ప్రాంత ప్రజల కు మెరుగైన ఉచిత వైద్య సేవలందించేందుకు కృషి చేస్తారని ఈ ప్రాంత ప్రజలు ఆశాభావం వ్యక్తపరుస్తున్నారు. భువనగిరి ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డి ఎయిమ్స్ సభ్యులుగా నియమితులైనందుకు కాంగ్రెస్ పార్టీ మైనార్టీ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రఫీఉద్దీన్ హర్షం వ్యక్తపరుస్తున్నారు.

## బాన్సువాడలో

## సీఎం కప్పు జిల్లా స్థాయి కుస్తీ పోటీలు

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ పట్టణ కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కాలేజీ నందు సీఎం కప్ కామారెడ్డి జిల్లా స్థాయి కుస్తీ పోటీలు 16-12-2024 సోమవారం రోజున నిర్వహించబడును. వయసు, బరువులు అండర్ 17 ఇయర్స్ బాయ్స్ కేజీ 41, 45, 48, 51, 55, 60, సబ్ జూనియర్ విభాగంలో అండర్ 20 ఇయర్స్ బాయ్స్ 50 57 61 65 70 74 విభాగం జూనియర్ భాగంలో పోటీలు నిర్వహించబడును. ఇట్టి పోటీలో గెలుపొందినవారు సీఎం కప్పు రాష్ట్రస్థాయికి పంపబడును అనిజిల్లాఅమ్యాచూర్ రెజ్లింగ్ అధ్యక్షులు పీ వెంకటి, కార్యదర్శి బి సాయిలు తెలిపారు. ఇట్టి పోటీల ప్రారంభోత్సవానికి స్థానిక ఎమ్మెల్యే వ్యవసాయ సలహాదారులు పోచారం శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీల్ చైర్మన్ కాసుల బాలరాజు, పాల్గొంటారు. పిఈటి లు, పీడి లు, అందరూ పాల్గొనాలని ఆమ్యచూర్ రెజ్లింగ్ అసోసియేషన్ కామారెడ్డి వారు తెలిపారు.

## ఈ ఘటన జరగడం

## చాలా బాధాకరం జరిగిన నష్టం పూడ్చలేనిది

**నాలాలో పడి కొట్టుకుపోయి మృతి చెందిన బాలుడు ముజమిల్ తల్లిదండ్రులను పరామర్శించిన ఇంచార్జి బండి రమేష్..**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



ఆడుకుంటూ నాలాలో పడి కొట్టుకుపోయి మృతి చెందిన ముజమిల్ తల్లిదండ్రులను కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్, ఆదివారం వారి నివాసంలో కలిసి పరామర్శించారు. పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాలతో బండి రమేష్ స్థానిక నాయకులతో కలిసి మృతుడి తల్లిదండ్రులను కలిసి ఓదార్చారు జరిగిన నష్టం పూడ్చలేనిదన్నారు. ఈ ఘటన చాలా బాధాకరమన్నారు, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా చర్యలు తీసుకుంటామన్నారు. వాటర్ వర్క్స్, జిహెచ్ఎంసి అధికారులతో ఫోన్లో మాట్లాడారు బాదిత కుటుంబానికి తగు నష్టపరిహారం వచ్చేలా చూస్తానని రమేష్ ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## ముగిసిన కేసీఆర్ క్రికెట్ ట్రోఫీ టోర్నమెంట్


పటాన్‌చెరు,15డిసెంబర్,టైమ్స్ ఆఫ్ వార్త:



పటాన్ చెరు నియోజకవర్గంలోని ఇలాపూర్ గ్రామంలో నిర్వహించిన కేసీఆర్ క్రికెట్ ట్రోఫీ టోర్నమెంట్ విజయవంతంగా ముగిసింది. ఈ టోర్నమెంట్ విజేతలకు బహుమతులు అందజేయడానికి తెలంగాణ మాజీ మంత్రి, సిద్దిపేట శాసనసభ్యులు తన్నీరు హరీశ్ రావు హాజరు కానున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ యువనాయకుడు మాదిరి ప్రిథ్వీరాజ్ కార్యస్థలాన్ని సందర్శించి, ఏర్పాట్లను పరిశీలించారు. టోర్నమెంట్ నిర్వహణలో ఇలాపూర్ మనిక్ యాదవ్ కృషిని ఆయన ప్రశంసించారు.

## పరమేష్ గౌడ్ నూతన గృహప్రవేశం..

**శుభాకాంక్షలు తెలియజేసిన టిపిసిసి అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగం, కాంగ్రెస్ నాయకులు ఏకాంత్ గౌడ్**



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

కూకట్పల్లి సాక్షి జోన్ ఇంచార్జ్ పరమేష్ గౌడ్ నూతన గృహప్రవేశ కార్యక్రమానికి కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ సీనియర్ నాయకులు టిపిసిసి అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగం తో శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు ఏకాంత్ గౌడ్ కలిసి హాజరై శుభాకాంక్షలు తెలియజేసారు..

## ఏరియా ఆసుపత్రి నూతన భవన నిర్మాణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే పోచారం



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ పట్టణంలో రూ.37.50 కోట్లతో నూతనంగా నిర్మించే 100 పడకల ఏరియా ఆసుపత్రి నూతన భవన నిర్మాణ పనులను పరిశీలించిన రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహా దారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి .ఆసుపత్రి నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, పనులు వేగంగా జరిపించడంతో పాటుగా నాణ్యత లోపంలేకుండాచూడాలనిసూచించారు. ఆసుపత్రి నిర్మాణ పనుల పురోగతిని నిత్యం పర్యవేక్షిస్తూ ఉంటాననికాంట్రాక్టర్కుసూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, హాస్పిటల్ సిబ్బంది, తదితరులు, పాల్గొన్నారు.

## నూతన గృహప్రవేశానికి హాజరైన పీఏసీ చైర్మన్ అరికెపూడి గాంధీ, కార్పొరేటర్ దొడ్ల



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

కూకట్పల్లి సాక్షి జోనల్ ఇంచార్జ్ సీనియర్ జర్నలిస్ట్ సాక్షి పరమేష్ గౌడ్ నూతన గృహప్రవేశానికి శేర్లింగంపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు పీఏసీ చైర్మన్ అరికెపూడి గాంధీ, కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ తో కలిసి నూతన గృహప్రవేశంలో పాల్గొన్న తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర నాయకులు చిరుమర్తి రాజు

## పెంచిన డైట్, కాస్మోటిక్ చార్జీలు పౌష్టికాహార లోప నివారణకు దోహదపడుతాయి

**ఘనంగా న్యూ డైట్ మెనూ లాంచింగ్ ప్రోగ్రాం**

ఐనవోలు,15డిసెంబర్,టైమ్స్ ఆఫ్ వార్త:




తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గురుకుల, సంక్షేమ పాఠశాలల్లో విద్యనభ్యసించే విద్యార్థుల డైట్, కాస్మోటిక్ చార్జీలు పెంచడం వల్ల విద్యార్థులకు పౌష్టికాహార లోపం లేకుండా ఉండేందుకు దోహదపడుతాయని జడ్పీ సీఈఓ విద్యాలత అన్నారు. మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిబాపూలే బాలుర పాఠశాలలో నిర్వహించిన న్యూ డైట్ మెనూ లాంచింగ్ కార్యక్రమానికి హనుమకొండ జడ్పీ సీఈఓ విద్యాలత, ఐనవోలు తహసీల్దార్ విక్రమ్, మండల విద్యా శాఖ అధికారి ఆనందం హాజరయ్యారు. ఈ సందర్భంగా హనుమకొండ జిల్లా జడ్పీ సీఈఓ విద్యాలత, ప్రిన్సిపాల్ శ్రీలత కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం జడ్పీ సీఈఓ విద్యాలత మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తు పాఠశాలలోనే ప్రారంభం అవుతుందని నైతిక విలువలతో కూడిన విద్యను అభ్యసించుటకు ఉపాధ్యాయుడు ఆదర్శంగా ఉండాలన్నారు. అలాగే ప్లాస్టిక్ రహిత సమాజాన్ని నిర్మించాలని సూచించారు. అందుకుగాను ప్రతి ఉపాధ్యాయుడు కీలకపాత్ర వహించాలి అన్నారు. పాఠశాల ప్రిన్సిపాల్ తిరునగరి శ్రీలత మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి సొసైటీ డైట్ చార్జీలను పెంచడం హర్షనీయమని అన్నారు. గురుకుల విద్యార్థుల డైట్ చార్జీలు 40 శాతం పెంచినందుకు గాను శనివారం గురుకుల పాఠశాల ఆవరణలో తల్లిదండ్రులు ప్రజాప్రతినిధులు, అధికారులు గురుకుల హాస్టల్ సందర్శన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొని పిల్లలతో కలిసి భోజనం చేశారు.

## అంబేద్కర్ విగ్రహం నిర్మాణ పనులను పరిశీలించిన అంబేద్కర్ సంఘం నాయకులు



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ గ్రామీణ మండలం కోనాపూర్ గ్రామంలోఆదివారం అంబేద్కర్ విగ్రహ నిర్మాణ జరుగుతున్న పనులను పరిశీలించిన బాన్సువాడ డివిజన్ అంబేద్కర్ సంఘం నాయకులు నేర్రె నర్సింలు, గైని రవి, మన్నే చిన్న సాయిలు, బేగరి డాక్టర్ సాయిలు, మన్నె నాగభూషణం, కోనాపూర్ అంబేద్కర్ సంఘంనాయకులు పాపయ్య ,గైని రాములు, గైన చిన్న సాయిలు, పోచయ్య, రాములు, తదితరులు, పాల్గొన్నారు.

## సృజన లక్ష్మీ నగర్ కాలనీ నూతన కమిటీ ఎన్నిక

**అధ్యక్షుడిగా గిర్నాల శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు చాటపల్లి మధుకర్**

అమీన్ పూర్,15డిసెంబర్,టైమ్స్ ఆఫ్ వార్త:



అమీన్ పూర్ మున్సిపాలిటీ పరిధిలోని బీరంగూడ సమీపంలో ఉన్న సృజన లక్ష్మి నగర్ కాలనీలో ఎన్నికల ద్వారా నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గిర్నాల శ్రీనివాస్ గెలుపొందారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీసీ రోడ్డు, ప్రధాన రహదారులకు సంబంధించి పెండింగ్ లో ఉన్న అండర్ డ్రైనేజ్, విద్యుత్ సమస్యలను, నూతన ఆలయ నిర్మాణాన్ని చేపడుతామని పేర్కొన్నారు. అంతేకాకుండా కాలనీలో ప్లే గ్రౌండ్, ఓపెన్ జిమ్, వీధి కుక్కల సమస్యను, మంచినీటి సరఫరాను, గణేష్ ఉత్సవాలను అంగరంగ నిర్వహిస్తానని తెలిపారు. కాలనీవాసులు తనను ఎన్నుకోవడం ఎంతో గర్వంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు అధ్యక్షుడు గిర్నాల శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు చాట్లపల్లి మధుకర్, ప్రధాన కార్యదర్శి డి.సీతారాముడు, సహాయ కార్యదర్శి డి.రవికుమార్, ఆర్గనైజింగ్ కార్యదర్శి రాంకిషోర్, కోశాధికారి సుధీర్, కమిటీ సభ్యులు నరసింహులు, సందీప్ రెడ్డి, మోహన్ రెడ్డి, విద్యాసాగర్, నవీన్ రెడ్డి, అభిలాష్, మురళి, కాలనీ వాసులకు హృదయపూర్వక అభినందనలు తెలిపారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
సోమవారం,
16-12-2024


## పటేల్ గూడా హరివిల్లు టౌన్షిప్ కాలనీ ప్రజలతో ఈర్ల రాజు ముదిరాజ్ సమావేశం

అమీన్ పూర్,15డిసెంబర్,టైమ్స్ ఆఫ్ వార్త:



అమీన్ పూర్ మండలంలోని పటేల్ గూడా గ్రామ పరిధిలోని హరివిల్లు టౌన్షిప్ కాలనీ ప్రజలతో అమీన్పూర్ బిజెపి మండల అధ్యక్షులు ఈర్ల రాజు ముదిరాజ్ సమావేశమై కాలనీ సమస్యల పై చర్చించారు. కాలనీలో నెలకొన్న ముఖ్యమైన సమస్యల గురించి కాలనీ ప్రజలతో మాట్లాడి తెలుసుకున్నారు. వారు చెప్పిన ముఖ్యమైన సమస్య శ్రీ ఆంజనేయస్వామి టెంపుల్ కు వెళ్లే దారి, వర్షాకాలంలో కురిసిన వర్షాల వల్ల రెండు చెరువులు అలుగు పారడంతో కాలనీ మునిగిపోయే పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు. కాలనీ వాసుల సమస్యను మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు సహకారంతో పరిష్కరిస్తామని కాలనీ ప్రజలకు తెలిపారు. ఈ సమావేశంలో అమీన్ పూర్ బిజెపి మండల ఉపాధ్యక్షులు పన్యాల శ్రీనివాస్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి తన్నీరు శ్రీకాంత్, మండల సెక్రటరీ నిమ్మల శ్రీధర్ రెడ్డి, మండల యువ మోర్చా అధ్యక్షులు ముత్యాల వెంకటేష్, యువ మోర్చా ప్రధాన కార్యదర్శి ఈర్ల లిఖిల్ ముదిరాజ్, బిజెపి సీనియర్ నాయకులు రాజేందర్ గౌడ్, ఈర్ల భాస్కర్ ముదిరాజ్, కాలనీ నాయకులు, హనుమంత్ రెడ్డి, గంగుల విష్ణువర్ధన్ రెడ్డి, కోల రాజు, గంజల నారాయణ, ప్రశాంత్ రెడ్డి, రాకేష్ రెడ్డి, రావి మురళీకృష్ణ, రాయల నవీన్, బోనగిరి సత్యం, హరివిల్లు కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

## బీజేపీ నూతన బూత్ కమిటీ ఎన్నిక


వర్ధన్నపేట,15డిసెంబర్,టైమ్స్ ఆఫ్ వార్త:



భారతీయ జనతా పార్టీ వర్ధన్నపేట మండల సంస్థాగత నిర్మాణంలో భాగంగా ఆదివారం బీజేపీ మండల అధ్యక్షులు రాయపురపు కుమారస్వామి ఆధ్వర్యంలో ఇల్లంద గ్రామంలోని బూత్ నెంబర్ 219 ప్రస్తుతం మారిన నెంబర్ 222 కమిటీని ఎన్నుకున్నారు. నూతన కమిటీకి అధ్యక్షులుగా వేల్పుల కార్తీక్ ను ఎన్నుకున్నారు. వర్సన్నపేట మండల సంయోజక్ జిల్లా ఉపాధ్యక్షులు ఏకాంతం ఎన్నుకోబడిన బూత్ అధ్యక్షులకు శాలువాకప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నాంపల్లి యాకయ్య, మండల ఎన్నికల ఇంచార్జ్ సాంబయ్య, మండల ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి కృష్ణమూర్తి, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు కర్క సోమిరెడ్డి, మల్లెపాక దూడయ్య, జోగుల సంపత్, సట్ల అనిల్, మల్లెపాక రాజు తదితరులు పాల్గొన్నారు.

## కక్కిరాలపల్లిలో కన్నుల పండుగగా అయ్యప్ప స్వామి మహా పడిపూజ

ఐనవోలు,15డిసెంబర్,టైమ్స్ ఆఫ్ వార్త:



హనుమకొండ జిల్లా ఐనవోలు మండలం కక్కిరాలపల్లి గ్రామంలో ఆదివారం మహాసమిష్టి 18 కలిశాలతో అయ్యప్ప స్వామి మహా పడిపూజను ఘనంగా నిర్వహించారు. తాంత్రిక గురు స్వామి ఆధ్వర్యంలో మొదటి పూజ శ్రీ విఘ్నేశ్వర స్వామికి, ఆనవాయితిగా అంబీమాత పూజ, అనంతరం శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్పకు పద్దెనిమిది కలశాలతో కూడిన గంగా, యమునా, కావేరి, గోదావరి, కృష్ణమ్మ జలాలతో పాటు పాలు, గంధం, చందనం, కుంకుమ, విభూది, నెయ్యి, పెరుగు, పలు రకాల పండ్లుతో స్వామివారికి కన్నుల పండుగగా అభిషేకం నిర్వహించారు. అనంతరం స్వామి వారి తీర్థ ప్రసాదాల వితరణను అయ్యప్ప స్వాములకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మూడు వందల మంది అయ్యప్ప స్వాములు, వందల సంఖ్యలో గ్రామ ప్రజలు ఈ మహా సమిష్టి పడిపూజలో పాల్గొని, తరించారు. గ్రామ ప్రజలు అష్టైశ్వర్యాలతో, సుఖశాంతులతో వర్ధిల్లాలని తాంత్రిక గురుస్వామి అందరికీ ఆశీర్వచనాలను అందించారు. ఈ మహా సమిష్టి పడిపూజలో అయ్యప్ప స్వాములు, గురుస్వాములు కిషన్, రాజు, సుమన్, రాజేందర్, నాగరాజు, గంట స్వామి కంజర్ల భాస్కర్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కుంభమేళా భక్తుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు

**ప్లాస్టిక్ రహితంగా కుంభమేళాగా జరుపుకోవాలి**

**యూపీ ప్రభుత్వ ఆహ్వానం మేరకు తానూ పాల్గొంటాను**

**: కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి వెల్లడి**

హైదరాబాద్ః దేశం నుంచే కాకుండా పలు ఇతర దేశాల నుంచి కూడా భారీ సంఖ్యలో పాల్గొనే కుంభమేళాలో భక్తుల కోసం కేంద్ర తరపున ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి, రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు జి.కిషన్‌రెడ్డి అన్నారు. ఈసారి కుంభమేళా జనవరి 13 నుంచి ఫిబ్రవరి 26 వరకు ఉత్తర్ ప్రదేశ్‌లోని ప్రయాగ్ రాజ్‌లో జరుగుతుందని చెప్పారు.-దాపు 30 కోట్ల మందికి పైగా భక్తులు పాల్గొనే అవకాశం ఉందని తెలిపారు. ఉత్తర్ ప్రదేశ్ ప్రభుత్వ ఆహ్వానం మేరకు తాను కూడా కుంభమేళాలో పాల్గొంటున్నానని తెలిపారు. ఆదివారం నాడిక్కడ ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్లాస్టిక్ రహితంగా కుంభమేళాను జరుపుకునేందుకు సన్నాహాలు చేస్తున్నామని తెలిపారు. ప్రపంచంలోనే అతిపెద్ద మతపరమైన వేడుకల్లో మహా కుంభమేళా ఒకటని అన్నారు. ఈ కార్యక్రమం ప్రతి 12 ఏళ్లకు ఒకసారి వస్తుందని తెలిపారు. భారతదేశం నుంచి మాత్రమే కాకుండా ప్రపంచ నలుమూలల నుంచి కోట్లాది మంది భక్తులు ఈ ఉత్సవంలో పాల్గొంటారు. పవిత్ర నదుల్లో వందలాది సంవత్సరాలుగా కుంభ మేళా లు జరుగుతున్నాయని తెలిపారు. సాధారణ ప్రజలతో పాటు వేలాది మంది సాధు సంతులు ఈ కుంభ మేళాలో పాల్గొనున్నారని ఆయన పేర్కొన్నారు. పెద్ద ఎత్తున హిందువులు ఈ కుంభ మేళాలో పుణ్య స్థానాలు చేయడాన్ని పవిత్ర మైన రోజులు గా హిందువులు భావిస్తారన్నారు. ఆరు పుణ్య దినాల్లో గంగానదిలో చేయాలని చెబుతారని, అవి జనవరి 13,14,29, ఫిబ్రవరి 3,12,26 తేదీల్లో మంచి రోజులు అని చెప్పారు. తెలంగాణ నుండి భారీగా భక్తులు పాల్గొని పుణ్య స్నానం ఆచరిస్తారన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డితోనే ఎస్సీ వర్గీకరణ సాధ్యం

**50శాతం రిజర్వేషన్లు మించరాదన్న సుప్రీం కోర్టు తీర్పును రద్దు చేయాలి**

**దళిత నిరుద్యోగ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల కుమారస్వామి**

వర్ధన్నపేట,15డిసెంబర్,టైమ్స్ ఆఫ్ వార్త:

తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీల ఏబీసీడీ వర్గీకరణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తోనే సాధ్యం అవుతుందని దళిత నిరుద్యోగ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల కుమారస్వామి ఆశాభావం వ్యక్తం చేశారు. ఆదివారం మండల కేంద్రంలో డిఎన్ఎస్ఎస్ రాష్ట్ర కార్యదర్శి కంజర్ల సమ్మయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన అత్యవసర సమావేశంలో ముఖ్య అతిధిగా కుమారస్వామి పాల్గొని మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఎస్సీ ఏబీసీడీ వర్గీకరణ కు కట్టుబడి ఉందని స్వయంగా ప్రకటించడం ఎస్సీ వర్గీకరణ ను వ్యతిరేకిస్తూ సభలు సమావేశాలు పెట్టిన కాంగ్రెస్ పార్టీలోని కొంతమంది నాయకులకు చెంపపెట్టు అని అన్నారు. ఎన్నో ఏళ్ళుగా పరిష్కారం కాని సమస్యలు నేడు సీఎం రేవంత్ రెడ్డి ఏడాది పాలనలోనే





పరిష్కారం దిశగా సాగుతున్నాయని ఈ ఘనత కేవలం సీఎం రేవంత్ రెడ్డికే దక్కుతుందన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కుల గణన, ఎస్సీ ఏబీసీడీ వర్గీకరణ అనుకూలంగా ప్రకటన చేయడం సంతోషకరమని అన్నారు.

## పోలోజు యుగంధర్ శర్మకు దక్కిన జాతీయ దైవ జ్యోతిష్య వాస్తు అవార్డు



తమిళనాడు లోని పాండిచ్చేరిలో అవార్డు అందుకున్న శర్మ

వర్ధన్నపేట,15డిసెంబర్,టైమ్స్ ఆఫ్ వార్త:

ప్రముఖ పురోహితులు, వాస్తు జ్యోతిష్యులు పోలోజు యుగంధర్ శర్మకు అత్యంత ప్రతిష్టాత్మకమైన జాతీయ స్థాయి దైవ జ్యోతిష్య వాస్తు అవార్డు-2024 దక్కింది. ఆదివారం తమిళనాడు రాష్ట్రంలోని పాండిచ్చేరిలో భారతీయ ఆధ్యాత్మిక, వైదిక జ్యోతిష్యం, వాస్తు అవైచి సేవా ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఆధ్యాత్మిక, వాస్తు జ్యోతిష్యుల 3వ అంతర్జాతీయ వార్షికోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో వర్ధన్నపేట పట్టణానికి చెందిన ప్రముఖ పురోహితులు, వాస్తు జ్యోతిష్యులు పోలోజు యుగంధర్ శర్మ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భారతదేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన పురోహితులు, వాస్తు జ్యోతిష్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర పురోహితుల సంఘం అధ్యక్షులు డాక్టర్ కె.కృష్ణమూర్తి చేతుల మీదుగా యుగంధర్ శర్మ జాతీయ స్థాయి దైవ జ్యోతిష్య వాస్తు అవార్డు-2024ను అందుకున్నారు. అనంతరం అవార్డు గ్రహీత యుగంధర్ శర్మ మాట్లాడుతూ జాతీయ స్థాయిలో దైవ జ్యోతిష్య వాస్తు అవార్డు దక్కడం చాలా సంతోషంగా ఉందని, ఈ అవార్డు తనపై ఆధ్యాత్మికత, వాస్తు జ్యోతిష్యం పై మరింత బాధ్యతను పెంచిందన్నారు. తనకు ఈ అవార్డు ప్రకటించిన సంఘ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## జర్నలిస్టులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుంది

**జర్నలిస్టులపై దాడి చేయడం సమంజసం కాదు**

**మోహన్ బాబు పై వెంటనే కేసు నమోదు చేయాలి**

**వర్ధన్నపేట యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు కుల్ల యాకాంతం**

వర్ధన్నపేట,15డిసెంబర్,టైమ్స్ ఆఫ్ వార్త:

ప్రభుత్వానికి అన్ని వర్గాల ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ సమాచారాన్ని సేకరించి అందజేస్తున్న జర్నలిస్టులపై దాడులు సమంజసం కాదని వర్ధన్నపేట యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు కుల్ల యాకాంతం అన్నారు. వర్ధన్నపేటలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కుల్ల యాకాంతం మాట్లాడుతూ మోహన్ బాబు ఆయన కుమారుడు మంచు మనోజ్ మధ్య జరుగుతున్న గొడవల గురించి కవరేజ్ కోసం వెళ్లిన టీవీ9 ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులపై



మోహన్ బాబు దాడి చేయడం మంచి పద్ధతి కాదని అన్నారు. మోహన్ బాబుకు మానసిక స్థితి సరిగా లేనట్లు ఉందని అతన్ని వెంటనే ఎర్రగడ్డలోని మానసిక రోగుల కేంద్రానికి పంపించాలని అన్నారు. ఇష్టం వచ్చినట్లుగా బౌన్సర్లను పెట్టి ఒక భయంకర వాతావరణం సృష్టిస్తున్నారని అన్నారు. అలాంటి వాటిని కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహించబోరని అన్నారు. జర్నలిస్టులపై అకారణంగా దాడులకు పాల్పడి విచక్షణ రహితంగా కొట్టిన మోహన్ బాబు పై పోలీసులు సుమోటో కింద వెంటనే నాన్ బెయిలబుల్ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో మరోసారి జర్నలిస్టులపై దాడి జరగకుండా చూడాలని కాంగ్రెస్ ప్రభుత్వం జర్నలిస్టులకు అండగా నిలబడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే జీఎస్సార్ ఆశీస్సులతో మొగుళ్ళపల్లికి 108 సేవలు

**కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు తక్కల్లపల్లి రాజు**

మొగుళ్లపల్లి,15డిసెంబర్,టైమ్స్ ఆఫ్ వార్త:

భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆశీస్సులతో మొగుళ్ళపల్లి మండల ప్రజలకు 108 సేవలు అందుబాటులోకి వచ్చాయని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు తక్కల్లపల్లి రాజు అన్నారు. గత కొన్నేళ్ళుగా మొగుళ్లపల్లి మండల ప్రజలకు 108 సేవలు అందుబాటులో లేని కారణంగా మండలంలోని ప్రజలు ప్రమాదాల బారిన పడినప్పుడు ఆర్థిక ఇబ్బందులతో సతమతమయ్యే వారని, మరికొందరు ఆర్థికలేమితో ప్రాణాలను కోల్పోయేవారని,



దీంతో మండల ప్రజల సౌకర్యార్థం భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు మొగుళ్ళపల్లి మండల ప్రజల మీద ఉన్న ప్రేమతో 108 అంబులెన్స్ సేవలను అందుబాటులోకి తెచ్చారని అన్నారు. ఈ సందర్భంగా ఆయన ఆదివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... శనివారం భూపాలపల్లిలో జరిగిన మంత్రుల పర్యటనలో 108 అంబులెన్స్ వాహనాన్ని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ప్రారంభించారు. కాగా మొగుళ్లపల్లి మండల కేంద్రంలో భూపాలపల్లి ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి మండలంలోని కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులంతా హాజరుకావాలని ఆయన పిలుపునిచ్చారు.

## భూమిలేని పేదలకు రూ.12వేలు..

(మొదటి పేజీ తరువాయి)..



కాంగ్రెస్ ఇప్పటివరకు రూ.54వేల కోట్ల అప్పులు చేసిందని తెలిపారు. ఈ లెక్కలపై అసెంబ్లీలో చర్చించేందుకు సిద్ధంగా ఉన్నామని చెప్పారు. పదేండ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్.. నీటిపారుదల, ఆర్అండ్‌బీ, పంచాయతీరాజ్, ఆస్పత్రులు, ఉద్యోగుల జీపీఎఫ్, ఫీజు రీయింబర్స్‌మెంట్, మధ్యాహ్న భోజనం తదితర శాఖలకు రూ.40,154 కోట్లు బకాయిలు పడిందన్నారు. పదేండ్లలో ప్రత్యక్ష, పరోక్షంగా బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.7,11,911 కోట్లు అప్పులు చేసి ప్రజలపై భారం మోపిందన్నారు. బీఆర్ఎస్ చేసిన అప్పులు ఆ పార్టీ నేతలు తినడానికైతే.. కాంగ్రెస్ చేసిన అప్పులు ఆ వడ్డీలు కట్టడానికి అని స్పష్టం చేశారు. పది నెలల్లో రూ.66,722 కోట్ల అప్పులు కట్టామన్నారు. ఇచ్చిన మాట ప్రకారం సన్నవడ్లు క్వింటాకు రూ.500 బోనస్ ఇస్తున్నామని తెలిపారు. ఈ బోనస్ ద్వారా ప్రతి ఎకరాకు రూ.10నుంచి రూ.15వేల వరకు రైతులు లబ్ది పొందుతున్నారని చెప్పారు. ప్రజా ప్రభుత్వం రైతు పక్షపాతిగా పనిచేస్తుందన్నారు. రూ.21వేల కోట్ల రుణమాఫీ ఒక్క ఏడాదిలోనే చేశామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా హాస్టల్ విద్యార్థులకు కామన్ మెనూ అమలు చేస్తున్నట్టు చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా పరిశ్రమల విస్తరణ కోసం కొత్తగూడెం, రామగుండం, ఆదిలాబాద్, వరంగల్ ప్రాంతాల్లో విమానాశ్రయాలను ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్టు తెలిపారు. రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌కు తలమానికంగా మూసీని అభివృద్ధి చేయడానికి మూసీ పునరుజ్జీవ కార్యక్రమం చేపట్టామన్నారు. అలాగే, అన్ని జిల్లాలనూ కలుపుతూ రీజనల్ రింగ్‌రోడ్డు ఏర్పాటు చేస్తామన్నారు. ఔటర్ రింగ్‌రోడ్డు, రీజనల్ రింగ్‌రోడ్డు మధ్య ఇండిస్టియల్, హౌసింగ్ క్లస్టర్లు ఏర్పాటు చేసి భవిష్యత్తు తరాలకు అందిస్తామని చెప్పారు. ఈ విలేకరుల సమావేశంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు దొబ్బల సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

## జైలుకు పంపిస్తానని బెదిరిస్తున్నారు..

(మొదటి పేజీ తరువాయి)..

బెదిరింపులకు పాల్పడటం సరైనది కాదు. రేవంత్ రెడ్డి ఈ విషయంలో చేసిన వ్యాఖ్యలు దిగజారుతున్న ఆయన మానసిక స్థితికి అర్థం పడుతున్నాయి. ఇలాంటి నిర్లక్ష్యమైన వ్యాఖ్యలతో రేవంత్ పరిశ్రమలకు ఏ సందేశం పంపుతున్నారు. ఇదేనా రాహుల్ గాంధీ దేశంలో పెట్టుబడులను ఆకర్షించడానికి తమ పార్టీ ముఖ్యమంత్రులకు నేర్పించిన గొప్ప వ్యూహం" అంటూ కేటీఆర్ ఎద్దేవా చేశారు.

## నేటి నుంచి మళ్లీ అసెంబ్లీ

(మొదటి పేజీ తరువాయి)..

వాటిలో 2024 తెలంగాణ జీతాలు, ఫించను చెల్లింపు, అనర్హతల తొలగింపు (సవరణ) ఆర్డినెన్స్, పురపాలక సంఘాల (సవరణ) ఆర్డినెన్స్, హైదరాబాద్ మహానగరపాలక సంస్థ (సవరణ) ఆర్డినెన్స్, వస్తుసేవల పన్ను ఆర్డినెన్స్, పంచాయతీరాజ్ (సవరణ) ఆర్డినెన్సులు ఉన్నాయి. అలాగే ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క 2022-23 ఆర్థిక సంవత్సర తెలంగాణ విద్యుత్ ఆర్థిక సంస్థ 9వ వార్షిక నివేదిక ప్రతిని కూడా సభలో ప్రవేశపెట్టారు. అలాగే సోమవారం జరిగే ప్రశ్నోత్తరాల్లో గ్రామ పంచాయతీల్లో బీటీ రోడ్ల నిర్మాణం, మున్సిపాల్టీల్లో పారిశుద్ధ్య కార్మికుల క్రమబద్ధీకరణ, గ్రామపంచాయతీలు, మండల, జిల్లా పరిషత్‌లకు సంబంధించిన పెండింగ్ బిల్లుల చెల్లింపు, ముదిరెడ్డిపల్లి చెరువులో నీటి కాలుష్యం, నూతన పారిశ్రామిక పార్కుల ఏర్పాటు, పర్యాటకానికి ప్రోత్సాహం, ఉస్మానియా యూనివర్సిటీలో బీఈ విద్యార్థుల డిటెన్షన్, బెల్ట్‌షాపుల మూసివేత, ఐవీఎఫ్ కేంద్రాలు, జీరో ఎన్‌రోల్‌మెంట్ పాఠశాలలపై సభ్యులు అడిగే ప్రశ్నలకు మంత్రులు సమాధానాలు చెప్తారు. అలాగే ఆర్ఓఆర్ సవరణ చట్టంపై కూడా ఈ సమావేశాల్లో బిల్లును ప్రవేశపెట్టే అవకాశాలు ఉన్నాయి. మధ్యాహ్నం 2 గంటలకు సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన క్యాబినెట్ సమావేశం జరగనున్నది.

